RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్: చెరుకు ఉపేందర్ | సోమవారం 21 అక్టోబర్ 2024

సంపుటి: 2 | సంచిక: 161 | పేజీలు: 4 | వెల: రూ.5/-



## ఢిల్లీలో సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద పేలుడు

ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

2లో..



### గొప్ప పనులు చేయడానికి

## రిస్క్ తీసుకోవాలి

**ధైర్యం, త్యాగం అనే రెండు విలువల గురించి తెలుసుకోవాలి**

**ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్‌లో సీఎం రేవంత్**

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఎంతటి గొప్ప నాయకుడికైనా ధైర్యం చాలా ముఖ్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. నాయకుడిగా ఎదగాలంటే తెలివితేటలు, నైపుణ్యం, కష్టపడి పనిచేయడంతో పాటు కొన్నిసార్లు అదృష్టం కూడా అవసరమని అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఐఎస్‌బీ లీడర్ షిప్ సమ్మిట్ ప్రారంభం కాగా.. ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. అనంతరం మాట్లాడిన ఆయన.. రాజకీయాల నుంచి తాను నాయకత్వం అంటే ఏంటో తెలుసుకున్నానని చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన వారసత్వం ఉందని చెప్పారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి నాయకులే అందుకు ఉదాహరణ అని అని అన్నారు. ఎవరైనా సరే గొప్ప పనులు చేయడానికి రిస్క్ తీసుకోవాలని.. రిస్క్ తీసుకోకుండా కొన్ని సాధించలేమని వ్యాఖ్యనించారు. గొప్ప నాయకులుగా ఎదగాలంటే కొన్నిసార్లు త్యాగం చేయడానికి కూడా సిద్ధంగా ఉండాలన్నారు. అలాంటి వారే గొప్పగా ఎదగగలరని అన్నారు. మంచి నాయకుడిగా ఎదగాలంటే.. ముందుగా ధైర్యం, త్యాగం అనే రెండు విలువల గురించి తెలుసుకోవాలని సూచించారు. ధైర్యంతో పాటు త్యాగాలు చేయడానికి సిద్ధంగా ఉంటే జీవితంలో ఓటమి తెలియకుండా విజయం సాధిస్తారని ఐఎస్‌బీ స్టూడెంట్స్‌కు సూచించారు.


**అదే నిజమైతే నా ఇంటిని నేనే కూల్చివేస్తా..**

**పట్నం మహేందర్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రాన్ని ఒక ట్రిలియన్ డాలర్ల జీడీపీ ఆర్థిక వ్యవస్థగా మార్చాలన్నదే తన నెక్స్ట్ టార్గెట్ అని అన్నారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలంటే హైదరాబాద్‌ను 600 బిలియన్ డాలర్ల నగరంగా మార్చాల్సిన అవసరం ఉందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచంలోని ప్రతి భాగానికి తీసుకెళ్లడానికి నాకు మీ సాయం కావాలని విద్యార్థులను కోరారు. మీరు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా ఇన్వెస్టర్లు, వ్యాపారవేత్తలు, సామాన్య ప్రజలతో తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్

..మిగతా 2లో

# దామగుండానికి గండం ఆజ్యం కేసీఆర్



చైనా ప్రెసిడెంట్ షి జిన్‌పింగ్



నేవీ రాడార్ గూగుల్ చిత్రం



సీఎం రేవంత్ రెడ్డి



కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



కేసీఆర్



కవిత

- 2017 లోనే దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కు అన్ని పర్యావరణ అనుమతులు తీసుకున్నది మాజీ సీఎం కేసీఆర్!!!!
- దేశ రక్షణ, దేశ భవిష్యత్తు, దేశ భద్రత కోసం రాజకీయాలు పక్కకు పెట్టాల్సిందే లేకపోతే చరిత్ర క్షమించదు
- భక్తులకు అనంతపద్మనాభ స్వామి కండిషనల్ (పండగలకు, పర్వదినాలకు) దర్శనాన్ని ఎత్తివేయాల్సిందే!!!!
- అనంతగిరి కొండల్లో జన్మించిన మూసీ నది విషయంలో కేంద్ర రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిందే
- దామగుండం అటవీ ప్రాంతంలో 12 లక్షల చెట్లను నరికే విషయంలో వెంటనే ప్రజలకు, స్పష్టత రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి!!!!
- కేటీఆర్, హరీష్ రావులు దామగుండం కృత్రిమ ఉ ద్యమానికి స్వస్తి పలికి, దేశ రక్షణ, దేశ భద్రతలో భాగం పంచుకోవాలి
- దేశంలోనే 1990లో తమిళనాడు చిరునవ్వేలి అటవీ ప్రాంతంలో మొదటి నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు.
- దామగుండం నేవీ రాడార్ స్టేషన్‌కి అంకురార్పణ చేసింది మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావే
- దామగుండానికి గండం, ఆజ్యం కేసీఆర్!!!!

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** 2017 లోనే గత బి.ఆర్.ఎస్, కెసిఆర్ ప్రభుత్వం వికారాబాద్, దామగుండం నేవీ రాడార్ స్టేషన్ కు అన్ని పర్యావరణ అనుమతులు తీసుకుని రాడార్ స్టేషన్ ఏర్పాటు కు అంకురార్పణ చేసింది, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధారాలతో తెల్పడంతో అసలు విషయం బయటపడింది. దామగుండం రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కొన్ని న్యాయచిక్కులు ఏర్పడడంతో కోర్టులో ఉన్న దామగుండం నేవీ రాడార్ స్టేషన్ పనులు తాత్కాలికంగా కెసిఆర్ హయాంలో ఆపు చేయడం జరిగిందని, రేవంత్ రెడ్డి తెలపడం తోనే అసలు విషయము బట్టబయలు అయింది. అనూహ్యంగా గత అసెంబ్లీ ఎన్నికలు రావడం ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో మెజార్టీ సీట్లు సాధించి, తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కావడం జరిగింది. వికారాబాద్ దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు కోర్టులు క్లియరెన్స్ చేయడంతో

..మిగతా 2లో



కేటీఆర్



హరీష్ రావు






RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# కశ్మీర్ లోయలో ఉగ్రదాడి.. ముగ్గురి మృతి..!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు రెచ్చిపోయారు. గాందర్ బాల్ జిల్లా సోన్ మార్గ్ ప్రాంతంలోని ఒక సొరంగ మార్గం నిర్మాణం వద్ద ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు వలస కార్మికులు మరణించారు. తొలుత దాడి జరిగినప్పుడు ఇద్దరు వలస కార్మికులు మరణించగా, మరో వ్యక్తి దవాఖానలో చికిత్స పొందుతూ మరణించాడు. మరో ఇద్దరు గాయాలతో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. ఉగ్రదాడి జరిగిన సంగతి తెలుసుకున్న భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని ఉగ్రవాదుల కోసం గాలింపు చేపట్టాయి. రెండు రోజుల క్రితమే షోపియాన్ జిల్లాలో బీహార్ రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడిని ఉగ్రవాదులు పొట్టన బెట్టుకున్నారు.

# దామగుండానికి గండం ఆజ్యం కేసీఆర్

మొదటి పేజీ తరువాయి...

కేంద్ర, రక్షణ శాఖ దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు ముమ్మర ప్రయత్నం చేయడమే కాక తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో చర్చలు జరిపిన సందర్భంగా 2017 లోనే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వపరంగా అన్ని అనుమతులు ఇచ్చారని కేంద్ర రక్షణ శాఖ తెలపడంతో దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు అంశం మళ్లీ తెరకెక్కింది. కోర్టుల నుండి క్లియరెన్స్ రావడంతో ఇదే అదునుగా రక్షణ శాఖ దూకుడు పెంచి, సీఎం రేవంత్ రెడ్డి తో కీలక చర్చలు జరిపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా దామగుండం నేవీ రాడార్ స్టేషన్ శంకుస్థాపన ముహూర్తం నిర్ణయించి, శంకుస్థాపన చేయడం జరిగింది. దేశ భద్రతకు, దేశ రక్షణకు సంబంధించిన రాడార్ స్టేషన్ ఏర్పాటుతో అంతర్జాతీయంగా గుర్తింపు రేవంత్ రెడ్డి సర్కార్ కు వస్తుందనే అక్కసు తోనే " దామగుండం నేవీ రాడార్ స్టేషన్" క్రెడిట్ అంతా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వస్తుందని బి ఆర్ ఎస్ పార్టీ యూటర్న్ తీసుకొని, కొంతమంది పర్యావరణ కారుల పేర్లు చెబుతూ, అట్టివారిని ముందు పెట్టి ఆర్థిక సహాయాలు అందిస్తూ, కృత్రిమ ఉద్యమానికి కేటీఆర్, హరీష్ రావులు తెర లేపారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పుడు పర్యావరణం దెబ్బతింటుందని, మూసినది ఎండిపోతుందని, రేడియేషన్ ఏర్పడి ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. దేశ రక్షణకు, దేశ భద్రతకు నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటు ఆపుదల సాధ్యం కాదని తెలిసి కూడా, కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలను రక్షణ శాఖను, "బదనామ్" చేస్తూ ప్రజలలో ఒక భయంకర వాతావరణం సృష్టిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మొన్న జరిగిన పత్రికా సమావేశంలో తెలపడంతో అన్ని విషయాలు ప్రజలకు అర్థమయ్యాయి. ఇక్కడ దేశ రక్షణకు, దేశ భద్రతకు సంబంధించిన కొన్ని వాస్తవ విషయాలను కూడా మనము చర్చించాల్సిన అవసరం ఉన్నది. మన శత్రుదేశం అయిన " చైనా" ప్రపంచంలోనే అధికంగా 78 సంబరైన్లతో సొంత శాస్త్ర, సాంకేతిక రంగాలతో తయారు చేసుకుని యుద్ధ గూడాచారి వ్యవస్థను పటిష్టపరుచుకొని ఉన్నది. సముద్ర గర్భయుద్ధటాంకర్లతో మరియు ప్రపంచ ఆధునిక యుద్ధ రాడార్లతో బలోపేతంగా ఉన్న దేశం చైనా, ఆర్థికంగా, మిలటరీ పరంగా, సైనిక పరంగా సముద్ర జల అంతర్గాం సైన్యపరంగా, వైమానిక విమాన సైన్యపరంగా, అత్యాధునిక యుద్ధ ట్యాంకర్లు, యుద్ధ విమానాలతో సముద్రం నేవి సైన్య పరంగా, శాస్త్ర,



సాంకేతిక, రంగ పరంగా, ప్రపంచ జనాభా పరంగా, ప్రపంచ దేశాలను శాసించే అగ్రరాజ్యంగా, అవతరించి, భారత్ పై యుద్ధ కాంక్షతో భారత్ బార్డర్లలో ఉన్న మన సైనికులతో యుద్ధ కవ్వింపు చర్యలకు పాల్పడుతున్న విషయాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారనే అన్న విషయం, ఇటు కెసిఆర్, అటు హరీష్ రావు, కేటీఆర్, కల్వకుంట్ల కవిత లకు తెలిసికూడా దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ను వ్యతిరేకిస్తున్నారంటే వారి దేశభక్తి!!! ఏపాటిదో??!!! అర్థం చేసుకోవచ్చు. దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఆపడానికి ఈ సోకాల్డ్ నాయకులు ఎన్ని కృత్రిమ ఉద్యమాలకు మద్దతు ఇచ్చినా??? ప్రజలను రెచ్చగొట్టే ప్రసంగాలు ఇచ్చి ఉద్యమించినా??? నేవీ రాడారు స్టేషన్ ఏర్పాటును ఆపలేమని కెసిఆర్, కేటీఆర్, కల్వకుంట్ల కవిత, హరీష్ రావు, వినోద్ రావు, సంతోష్ రావు బి ఆర్ ఎస్ కల్వకుంట్ల కుటుంబ సభ్యులు గుర్తుఎరిగి, దేశ రక్షణకు, దేశ క్షేమంకు, దేశభద్రతకు, దేశ ప్రజల అభివృద్ధికి, దేశ సంక్షేమం, కోసం "దేశభక్తిని" చూపించి దామగుండం నేవీ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు సంపూర్తి మద్దతు ఇచ్చి, తమ రాజకీయ శీలాన్ని, తమ దేశభక్తిని నిరూపించుకోవలసిన సమయం "కల్వకుంట్ల కుటుంబ సభ్యులు గుర్తిస్తే వారికే మంచిది." ఇక్కడ మరొక కీలక అంశం చర్చించక తప్పదు పర్యావరణ ప్రేమికులు, పర్యావరణ కారులు అంటున్నట్టు, నేవీ రాడార్ స్టేషన్ వికారాబాద్, దామగుండం, అనంతగిరి కొండల్లో ఏర్పాటు చేస్తే!!! ప్రజల ఆరోగ్యానికి ఉపయోగపడే ఔషధ మొక్కలు, తుడిచిపెట్టుకుపోతాయని అంటున్నారు. మూసినది జన్మస్థలమైన అనంతగిరి కొండలకు ప్రమాదం ఉంటుందని అంటున్నారు. మూసీనది ప్రశ్నార్థకమవుతుందని అంటున్నారు. ప్రాచీన అనంత పద్మనాభ స్వామి దేవాలయం, కనుమరుగవుతుందని అంటున్నారు. కృష్ణ దేవాలయం ప్రమాదంలో పడుతుందని అంటున్నారు. రామలింగేశ్వర స్వామి ప్రజల దర్శనానికి పండుగ, పర్వదినాలకు మాత్రమే అనుమతులు ఉంటాయని అంటున్నారు. వేల ఎకరాలు ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ భూములు అటవీ ప్రాంత భూములుగా మార్చి స్వామి వారి భక్తులకు శఠగోపురం పెడుతున్నారని అంటున్నారు. 12 లక్షల చెట్లను, అడవి సంపదను నాశనము చేసి, వాతావరణ సమతుల్యానికి తూట్లు పొడుస్తున్నారని అంటున్నారు. ఆహ్లాదకరమైన అటవీ సంపద ప్రాంతంలో నేవీ రాడార్ స్టేషన్ రావడంతో రేడియేషన్, ఏర్పడి పెద్ద ఎత్తున ప్రజలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని శాస్త్రీయంగానే విపుదీకరిస్తున్నారు. ప్రజలు, పర్యావరణవేత్తలు, పర్యావరణ ప్రేమికులు అంటున్న ఈ మాటలపై కచ్చితంగా కేంద్ర రక్షణ శాఖ, రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పెద్దలు ప్రజలకు సమాధానాలు చెప్పాల్సిన అవసరం ఉన్నది. ఇంకొక ముఖ్య అంశం కూడా చర్చించుకోవాలి ఇండియన్ నేవీ కెప్టెన్ సందీప్ దాస్ చెబుతున్నట్టు దేశంలో దామగుండం నేవీ రాడార్ స్టేషన్ రెండవ స్టేషన్ అని, అంతకుముందే 1990లో తమిళనాడు "చిరునవ్వేలి" అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడి ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉత్పన్నం కాలేదని, దేశ రక్షణకు కోసం, దేశ భవిష్యత్తు కోసం, దేశ భావితరాల ఉనికి కోసం, ప్రపంచ దేశాలకి భారత్ అంటే వణుకు పుట్టే, ఇటువంటి "గూఢచార నేవీ రాడార్ స్టేషన్ల" అవసరం ఎంతైనా ఉందని అన్న మాటలు గుర్తు చేయాల్సి వస్తుంది. మినిస్ట్రీ ఫర్ ఎన్విరాన్మెంట్ మరియు ఫారెస్ట్ , క్లైమేట్ చేంజ్ డిపార్ట్మెంట్ల వారి అన్ని అనుమతులు తీసుకున్నామని భారత నేవీ కెప్టెన్ సందీప్ దాస్ అన్న మాటలు దేశ భద్రత కోసం అవసరమే!!! అని విమర్శకులు ఆలోచిస్తే మంచిది.




# గొప్ప పనులు చేయడానికి రిస్క్ తీసుకోవాలి

మొదటి పేజీ తరువాయి...

నగరం గురించి గొప్పగా మాట్లాడాలన్నారు. భారత్‌లోని ఇతర నగరాలతో హైదరాబాద్ పోటీపడాలని తాను ఏనాడు కోరుకోవటం లేదని చెప్పారు. లండన్, పారిస్, న్యూయార్క్, టోక్యో, సియోల్ వంటి నగరాలతో హైదరాబాద్ నగరం పోటీపడాలని కోరుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రపంచపటంలో భారతదేశం, హైదరాబాద్ నగరాన్ని అత్యుత్తమంగా మారాలన్నది చాలా పెద్ద లక్ష్యమన్నారు. అయినా అది అసాధ్యం కాదన్నారు. తెలంగాణలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలనే మంచి నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాట్లు వెల్లడించారు. తాను సౌత్ కొరియాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని సందర్శించినట్లు చెప్పిన రేవంత్ అటువంటి సౌకర్యాలు మన స్పోర్ట్స్ యూనివర్సిటీలో ఉంటాయని అన్నారు. ISB విద్యార్థులుగా మీరు హైదరాబాద్, తెలంగాణతో పాటు న్యూ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్‌లు అని చెప్పుకొచ్చారు.



# అశోక్‌నగర్‌లో మరోసారి ఉద్రిక్తత

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** నగరంలోని అశోక్ నగర్‌లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. గ్రూప్-1 అభ్యర్థులు ఆదివారం ఉదయం రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. అభ్యర్థులు మీడియా సమావేశం పెట్టే ప్రయత్నం చేయడంతో వారిని పోలీసులు అడ్డుకున్నారు. వివరాల ప్రకారం.. గ్రూప్-1 అభ్యర్థులు పెద్ద సంఖ్యలో అశోక్‌నగర్‌లో రోడ్లపైకి వచ్చారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో మాట్లాడే ప్రయత్నం చేశారు. దీంతో, అప్రమత్తమైన పోలీసులు.. వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో అభ్యర్థులు మాట్లాడుతూ.. మా జీవితాలు రోడ్డు మీద పడుతున్నాయి. మా బాధలు వినండి సీఎం రేవంత్ రెడ్డి. మిమ్మల్ని ప్రాధేయపడుతున్నాం. కొద్దిగా కనికరించండి. జీవో నంబర్ 29ని రద్దు చేయండి. ప్రిలిమ్స్ హాల్ టికెట్, మెయిన్స్ హాల్ టికెట్ నంబర్లు వేరు వేరుగా ఉన్నాయి. ఇలా చరిత్రలో నంబర్లు వేరే వేరేగా ఎప్పుడూ రాలేదు. ఎగ్జామ్ ప్రిలిమ్స్, మెయిన్స్ ఒక్కరే రాసినప్పుడు వేరే వేరే హాల్ టికెట్ నంబర్లు ఎలా వస్తాయి. ఇదే విషయంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాం. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి మమ్మల్ని పిలిచి మాట్లాడాలని సీఎం రేవంత్ రెడ్డి గారిని వేడుకుంటున్నాం అని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు.. గ్రూప్-1 అభ్యర్థులు పెద్ద సంఖ్యలో రోడ్ల మీదకు రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అశోక్ నగర్‌లో భారీ సంఖ్యలో బందోబస్తే ఏర్పాటు చేశారు. అలాగే, గాంధీ భవన్ వద్ద ముందస్తుగా భద్రతను పెంచారు.

# ఢిల్లీలో సీఆర్పీఎఫ్ పాఠశాల వద్ద పేలుడు

## ముమ్మర దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఢిల్లీలోని రోహిణి ప్రాంతంలోని సీఆర్పీఎఫ్ పాఠశాల వెలుపల పేలుడు సంభవించింది. ఆదివారం (అక్టోబర్ 20) ఉదయం 7:50 గంటల ప్రాంతంలో భారీ పేలుడు శబ్దం వినిపించింది. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ పాఠశాల గోడ సమీపంలో పేలుడు సంభవించింది. బాంబు పేలుడు జరిగిన వెంటనే భారీ పొగలు కూడా కనిపించాయి. ఈ ఘటన తర్వాత ఆ ప్రాంత ప్రజల్లో భయాందోళన వాతావరణం నెలకొంది. వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చెరుకుని మంటలు అదుపు చేసింది. ఆదివారం పాఠశాలకు సెలవు కావడంతో విద్యార్థులు ఎవరూ స్కూల్‌కి రాలేదు. లేకుంటే ప్రాణ నష్టం జరిగేదని చెబుతున్నారు. పేలుడు సమాచారం అందుకున్న ఢిల్లీ పోలీసుల ప్రత్యేక బృందం కూడా ఘటనాస్థలికి చేరుకుంది. పేలుడు కారణంగా సమీపంలో పార్క్ చేసిన వాహనాలు, ఇళ్ల అద్దాలు కూడా పగిలిపోయాయి. సిఆర్‌పిఎఫ్ పాఠశాలకు సమీపంలో చాలా దుకాణాలు ఉన్నాయని, అందువల్ల సిలిండర్ పేలుడు ఫలితంగా ఈ పేలుడు సంభవించే అవకాశం ఉందని చెప్పారు. సంఘటనా స్థలానికి క్రైమ్ టీమ్, ఎఫ్ఎస్ఎల్ టీమ్, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లను రప్పించారు. క్రైం సీన్‌ను సీజ్ చేశారు. అగ్నిమాపక దళం బృందం సంఘటనా స్థలంలోనే ఉంది. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరి విధానాలు ఒక్కటే

## కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** పోలీసులది దౌర్జన్య దమనకాండ కాంగ్రెస్ దురహంకారానికి నిదర్శనమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హిందూ నిరసనకారులపై లాఠీచార్జీ సహించరానిదని, బీఆర్ఎస్, కాంగ్రెస్ ఇద్దరి విధానాలు ఒక్కటే అని కిషన్ రెడ్డి అన్నారు. అన్యమతస్థుల ప్రార్థనాలయాల్లో శబ్దాలు పోలీసులకు, సీఎంకు వినిపించవా? గుడిపక్కనే అంతమంది క్లాసుల పేరిట ఉంటే పోలీసులేంచేస్తున్నారు? వీకీపీడీయా, గూగుల్ ద్వారా సమాధానాలు రాయాలా? నిరుద్యోగులు, విద్యార్థులతో మాట్లాడరెందుకు? పరీక్షల్లో ఒకే విధానం ఎందుకు పెట్టలేదు? అని ప్రశ్నించారు కిషన్ రెడ్డి. నిరుద్యోగ యువకులు గత వారం రోజులుగా అశోక్ నగర్ లో నిరసన కార్యక్రమాలు చేపడితే సీఎం మాటలు చేతలు దాటుతున్నాయే తప్ప సచివాలయం గేటు దాటటడం లేదని, నిరుద్యోగ, రైతాంగ, పేదలకు ఇచ్చిన హామీలు, ఆరు గ్యారంటీలు, ఎన్నికలలో హామీలు ఏ ఒక్కటి సచివాలయం గేటు దాటడం లేదన్నారు కిషన్ రెడ్డి. దేవాలయంలో రక్తాభిషేకం చేస్తారా? నిరసనాకారులు టెర్రరిస్టులా? అని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పూర్తి హిందూ వ్యతిరేక వైఖరిని అవలంబిస్తున్నారని, వినాయక చవితి, బోనాలు, దేవీ నవరాత్రుల సందర్భంగా అనేకమందిపై



కేసులు పెట్టించారన్నారు. అన్యమతస్థులకు సంబంధించిన ప్రార్థన కేంద్రాల్లో ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వస్తున్న శబ్దాలు పోలీసులకు, ముఖ్యమంత్రికి వినబడవా? కనబడవా? అని కిషన్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా..'ఇతర రాష్ట్రల నుంచి వచ్చిన వారు అక్కడ మతపరమైన శిక్షణ పొంది హిందూ దేవాలయంపై ఒక వ్యక్తి దాడి చేస్తే ఎందుకు సీఎం, కాంగ్రెస్ పార్టీ ఖండించలేదు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, అమ్మవారిని కొలిస్తే, హిందూ దేవుళ్ల పండుగలు దేవున్ని కొలిస్తే రాహుల్ గాంధీకి ఎందుకు బాధ వేస్తుంది. ముత్యాలమ్మ నిరసనకారులపై ఎందుకంత పాశవికంగా దాడి చేయాల్సిన అవసరం ఏర్పడింది. ఒక కార్యకర్తకు 9 కుట్లు పడ్డాయి. దేవాలయ ధ్వంసం వంటి వీడియోలు చూసిన ఏ హిందువుకైనా ఆగ్రహం రాకుండా, ఆక్రోశం రాకుండాఉంటుందా? అసలు మోటివేషన్ క్లాసుల పేరుతో అంతమంది గుడిపక్కనే హిందూ వ్యతిరేక విధానాలకు పాల్పడుతుంటే పోలీసులు, ప్రభుత్వం ఏం చేస్తుంది అశోక్ నగర్ లైబ్రరీలో సీఎం కాకముందు కబుర్లు చెప్పారన్నారు. ఇప్పుడేమో ఏకంగా లాఠీచార్జీకి దిగుతారా? వారంతా మన పిల్లలే అని వారితో ఒకసారి చర్చిస్తే పోయేదేముందని వారి బాధను కూడా అర్థం చేసుకోవాలి. సీఎం తీరు చూస్తే బీఆర్ఎస్ విధానాన్ని కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తుందన్నట్లు స్పష్టం అవుతుంది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లో ఏ విధమైన మార్పు లేదు. బీఆర్ఎస్ కాంగ్రెస్ సేమ్ టు సేమ్ వీరి విధానాలతో నిరుద్యోగ యువత ఆందోళన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ధైర్యం లేకుంటే పోలీసులు వెంట బెట్టుకెళ్లండి.. వీకీపీడియా, గూగుల్ ను ఆధారంగా తీసుకొని పరీక్షలు రాయమంటారా? తెలుగు అకాడమీ పుస్తకాల జవాబులు చెల్లవంటే విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జీవో 29 విషయంలో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అందులో దాపురికం లేకపోతే ఎందుకు పిలిచి మాట్లాడరు' అని కిషన్ రెడ్డి అన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# జీవో 29 ఉపసహరించుకోవాలి

## సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి సంజయ్ లేఖ

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** పంథాలు, పట్టింపులకు పోకుండా జీవో 29ని ఉపసంహరించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ సూచించారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనపై ఆయన సీఎం రేవంత్‌కు లేఖ కేంద్రమంత్రి బండి సంజయ్ లేఖ రాశారు. రేపు పరీక్షలని తెలిసి విద్యార్థులు ఆందోళన కొనసాగిస్తున్నారంటూ అర్థం చేసుకోవాలన్నారు. నిరుద్యోగులంతా మీ కుటుంబ సభ్యులుగా భావించి వారి ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు. గ్రూప్-1 పరీక్షలను రీషెడ్యూల్ చేయాలన్నారు. జీవో 29 కారణంగా గ్రూప్-1 పరీక్షల్లో 5,003 మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు అనర్హలయ్యారన్నారు. 563 పోస్టులకు గుండుగుత్తగా 1:50 చొప్పున అభ్యర్థులను ప్రకటించడం అన్యాయమన్నారు. ఈ మొత్తం పోస్టుల్లో 354 రిజర్వ్ పోస్టులని.. 29 జీవోతో ఓపెన్ కేటగిరిలో అర్హత సాధించిన రిజర్వ్ అభ్యర్థులను సైతం రిజర్వ్ కేటగిరీలో చేర్చడం అన్యాయమన్నారు. ఈ జీవోతో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల అభ్యర్థులు 1:50 చొప్పున అర్హత సాధిస్తే.. ఓసీ వర్గాలు 1:65 శాతం మేరకు అర్హత సాధించారన్నారు.

# పుల్లపుకుంటలో గుర్తు తెలియని మహిళా మృతదేహంపై వీడిన మిస్టరీ

**కల్లూరు -ప్రభాత సూర్యుడు:** కల్లూరు నుండి లక్ష్మీపురం వెళ్ళు దారిలో పుల్లపు కుంట యందు గుర్తుతెలియని మహిళా మృతదేహం లభించగా దానిపై కేసు నమోదు చేసి విచారించగా చంద్రుగొండ మండలం మద్దికూరు గ్రామానికి చెందిన నారాయణపేట నరసమ్మ భర్త రామస్వామి వయస్సు 52 సంవత్సరాలు కోయ కులానికి చెందిన మహిళా అని తెలిసినది. ఈ క్రమంలో తదుపరి విచారణలో భాగంగా భూక్య ప్రసాద్ తండ్రి లేటు గోబ్రియా వయస్సు 35 సంవత్సరాలు లంబాడ,కరెంటు పనిచేసే వ్యక్తి లక్ష్మీపురం గ్రామం కల్లూరు మండలం చెందినా వ్యక్తి,మరియు నెల్లూరి మల్లేశ్వరి భర్త మల్లికార్జున్ వయస్సు 35 సంవత్సరములు, పల్లె రెడ్డి, సుతారి పని చల్లాయపాలెం గ్రామం, సంగం మండలం, నెల్లూరు జిల్లా. ప్రసాద్ కి సుమారు 20 సంవత్సరాల క్రితం పాయపూరు గ్రామానికి చెందిన కళ్యాణి తో వివాహమై నది. ఈ క్రమంలో 10 సంవత్సరాల క్రితం తనను వదిలివేసి ఒంటరిగానే ఉంటూ కరెంటు పని చేసుకుని జీవిస్తున్నాడు . కరెంటు పని నిమిత్తం సుమారు నాలుగు సంవత్సరాల క్రితం కొత్తగూడెం కు వెళ్లగా అచ్చట మృతురాలైన నరసమ్మ తనకు పరిచయం కాగా తనని ఇంటికి తీసుకుని వచ్చి పెళ్లి చేసుకున్నాడు. కరెంటు పని నిమిత్తం సుమారు సంవత్సరం క్రితం నెల్లూరు వెళ్లి చెల్లాయపాలెం గ్రామానికి చెందిన నెల్లూరు మల్లేశ్వరిని వివాహం చేసుకున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మృతురాలైన నరసమ్మ ప్రసాద్ తో గొడవ పడుతూ మల్లేశ్వరిని వదిలేయమని లేకుంటే గ్రామమంలోని పెద్దలకు చెప్పి పంచాయతీ పెట్టి పరువు తీస్తానని బెదిరిస్తున్నది అదేవిధంగా కల్లూరు పోలీస్ స్టేషన్లో వారిపై ఫిర్యాదు కూడా చేసినది దాంతో మల్లేశ్వరి మరియు ప్రసాద్ భయపడి వారిద్దరిని



కలిసి ఉండనివ్వదని ఉద్దేశంతో తనని ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని తేదీ 29.9.2024న ప్రసాద్, మల్లీశ్వరి బస్సులో కల్లూరు వచ్చి తనను చంపడానికి అనువైన స్థలమును ముందుగానే చూసుకొని మల్లేశ్వరి అట్టి తోటలో నక్కి ఉన్న అనంతరం ప్రసాద్ నరసమ్మ కు ఫోన్ చేసి కల్లూరు రమ్మని చెప్పి ఇకమీదట మనం మంచిగానే ఉందామని చెప్పి తన మాయమాటలతో ప్రసాద్ రాళ్ల బంజర రోడ్డులోని పోట్రు కృష్ణయ్య గారి మామిడి తోటలోకి సాయంత్రం సుమారు 6:30 గంటలకు తీసుకుని వెళ్లి ప్రసాద్ తన కనతులపై గట్టిగా కొట్టడంతో తను కింద పడిపోగా మల్లేశ్వరి చీరతో నరసమ్మకు ఉరివేసి ఇద్దరు కలిసి చీరను గట్టిగా గుంజి చంపినారు అనంతరం తన మృతదేహాన్ని మామిడి తోట పక్కన గల పుల్లపు కుంట చెరువులో పడేసినారు. ఈ క్రమంలో 15.10.2024న పుల్లపుకుంట చెరువులో గుర్తుతెలియని మహిళా మృతదేహాన్ని గుర్తించి మేము కేసు నమోదు చేసి. అట్టి మృతదేహం ఆచూకీ గురించి కల్లూరు మండలం లోని చుట్టుపక్కల గ్రామాల్లో కనిపించకుండా వెళ్లిన మహిళలల ఆచూకీ గురించి వెతుకుతూ లక్ష్మీపురం గ్రామంలో కూడా విచారించగా భూక్య ప్రసాద్ తో సహజీవనం చేస్తున్న నరసమ్మ కనిపించడం లేదని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లగా భూక్య ప్రసాద్ ఇంట్లో లేకపోవడంతో గ్రామస్తులకు ప్రసాదును పోలీస్ స్టేషన్కు రమ్మని చెప్పినాము ఆయినను ప్రసాద్ రాకపోవడంతో పలుమార్లు వారి ఇంటికి వెళ్ళగా బయపడ్డ ప్రసాద్ మల్లేశ్వరి లు , పోలీస్ స్టేషన్ కు వచ్చి లొంగిపోయినారు వీరిని రిమాండుకు పంపుతున్నాము అని తెలియ చేసారు.



# రియల్ ఎస్టేట్‌పై సీఎం కామెంట్స్

## కూల్చివేతలపై 'హైడ్రా' కీలక ప్రకటన

## ఆ నిర్మాణాల జోలికెళ్లమన్న రంగనాథ్

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగాన్ని దెబ్బతీయడానికి, రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక మూలాలను అస్థిరం చేయడానికి బీఆర్ఎస్, బీజేపీలు కుట్రలు చేస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించిన సంగతి తెలిసిందే. శనివారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. ప్రభుత్వ స్థలాలను, చెరువులను, కుంటలు, నాలాలను కబ్జా చేసినవారికి 'హైడ్రా' ఒక భూతం లాంటిదన్నారు. వారి పట్ల ఒక హైడ్రా అంకుశంలాగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. హైడ్రాపై కొందరు పనిగట్టుకొని అసత్య ప్రచారం చేస్తున్నారని రేవంత్ మండిపడ్డారు. హైడ్రా, మూసీ పునరుజ్జీవనం వేర్వేరు అంశాలని అన్నారు. ఇప్పటివరకు మూసీ పరిసరాల్లో కూల్చివేతలే జరగలేదని, హైడ్రా అటువైపు వెళ్ళనే లేదని అన్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు తమ ఫామ్ హౌజ్‌లను కాపాడుకోడానికే పేదలను అడ్డం పెట్టుకుని రాజకీయం చేస్తున్నారని సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధమైన నిర్మాణాల జోలికి వెళ్లకుండా హైడ్రాకు ఆదేశాలిస్తున్నట్లు చెప్పారు. తాజాగా సీఎం రేవంత్ కామెంట్స్, ఆదేశాలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ స్పందించారు. చట్టబద్ధమైన అనుమతులతో వెంచర్లు ఏర్పాటు చేసుకున్నవారు హైడ్రా కూల్చివేతలకు భయపడాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చెరువులకు సమీపంలో అనుమతులు ఉన్నా.. నిర్మాణాలు కూల్చివేస్తారని హైడ్రాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. చెరువులకు సమీపంలో ఉన్న నిర్మాణాలకు అన్ని అనుమతులు సక్రమంగా ఉంటే కూల్చివేయమని సీఎం చెప్పారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలకు హైడ్రా కట్టుబడి ఉంటుందని కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.


### హైడ్రా కూల్చివేతలు ఆగవు.. సీఎం రేవంత్ కీలక కామెంట్స్

కాగా, హైడ్రా పరిధిని ఇటీవల విస్తరించారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు లోపలి వరకు హైడ్రా పరిధిని విస్తరించారు. ప్రస్తుతం హైడ్రా కూల్చివేతలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఓఆర్ఆర్ పరిధిలోని చెరువులు, కుంటల ఎఫ్‌టీఎల్, బఫర్‌జోన్ల పరిధిని నిర్ధారించిన తర్వాత కూల్చివేతలు చేపట్టనున్నట్లు తెలిసింది. అందుకు మరో మూడు నెలల సమయం పట్టనుండగా.. అప్పటి వరకు కూల్చివేతలు ఉండవని ప్రభుత్వ వర్గాలు వెల్లడిస్తున్నారు. ఇక హైదరాబాద్ నగరంలోని ట్రాఫిక్ కంట్రోల్‌కు హైడ్రాను భాగస్వామ్యం చేయనున్నారు. హైడ్రా సిబ్బందిని వినియోగించుకోనున్నారు. వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ట్రాఫిక్ కంట్రోల్‌కు వాడుకోనున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

## తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** బంగాళాఖాతంలో మరో అల్పపీడన ప్రభావంతో మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరికలు జారీ చేసింది. అక్టోబర్ 21, 22 తేదీల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాతావరణ శాఖ రాష్ట్రవ్యాప్తంగా ఎల్లో అలర్ట్ ప్రకటించింది. ఈ అల్పపీడనం ప్రభావంతో మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని నిర్మల్, ఆదిలాబాద్, మంచిర్యాల, హైదరాబాద్, మేడ్చల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల, వరంగల్, హన్మకొండ, ఆసిఫాబాద్, కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రంగారెడ్డి, మల్కాజిగిరి జిల్లాల్లో రెండేసి వర్షాలు



పడే అవకాశం ఉంది. రాష్ట్రంలోని ఈ జిల్లాలకు అధికారులు ఎల్లో అలర్ట్ కూడా ప్రకటించారు. అరేబియా సముద్రంలో అల్పపీడనం ఏర్పడిన సంగతి తెలిసిందే. అయితే అల్పపీడన ప్రాంతం నుంచి ఎగువ ద్రోణి కొనసాగుతోంది. దీని ప్రభావంతో దక్షిణ కర్ణాటక, రాయలసీమ మీదుగా కోస్తాంధ్ర కోస్తా వరకు ద్రోణి ప్రభావం ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదివారం కూడా ఏపీలో వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఉత్తర, కోస్తాంధ్రతో పాటు రాయలసీమలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించారు. వర్షాల కారణంగా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎత్తైన ప్రాంతాలకు వెళ్లాలి. వర్షం పడే సమయంలో పిడుగులు పడే అవకాశం ఉన్నందున రైతులు, పశువుల కాపరులు చెట్ల కిందకు వెళ్లవద్దని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# అపూర్వ కలయిక





## 36 ఏండ్లకు మళ్లీ కలిసిన స్నేహితులు, ఉపాధ్యాయులు

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**యాదాద్రి భువనగిరి - ప్రభాత సూర్యుడు:** ఏండ్ల నాటి చిన్ననాటి స్నేహితులు మళ్లీ కలుసుకున్నారు. కలిసి చదువుకున్న చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. 36 సంవత్సరాల క్రితం ఒకే పాఠశాలలో కలిసి చదువుకున్న విద్యార్థులు ఒకే చోట కలవడంలో వారి ఆనందం ఎల్లలు దాటాయి. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని ఆలింగనం చేసుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వేముల కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-1992 సంవత్సరపు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి విద్యార్థులు కలుసుకుని సంతోషంగా గడిపారు. అప్పట్లో వారికి చదువు చెప్పిన ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోమయ్య, యాదగిరి, అయోధ్య రామయ్య, కృష్ణయ్య, మల్లేశం, పూర్వ విద్యార్థులు అనిత, హేమలత, సైదమ్మ, నిర్మల, భాగ్యలత, కృష్ణవేణి, సుల్తాన్ బేగం, భాగ్యమ్మ, ధనమ్మ, కాడిగళ్ల శ్రీనివాస్, గుండు ఈశ్వర్, అంబటి శ్రీనివాస్, గున్నయ్య జడిగా సత్తయ్య, పోలబోయిన సత్తయ్య, చెక్క మల్లేష్, బోడ భాస్కర్, రమేష్, బోయిన మచ్చగిరి, చంద్రశేఖర్, వేణు శర్మ, పాల్వాయి శేఖర్, వెంకట్ రెడ్డి, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com




## ఎంబీబీఎస్ అడ్మిషన్ కౌన్సెలింగ్.. ఎన్టీఆర్ హెల్త్ వర్సిటీకి ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు!

**అమరావతి, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయానికి ఆ రాష్ట్ర హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ ఓపెన్ క్యాటగిరీ సీటు ఒకటి ఖాళీగా ఉంచాలని ఆదేశించింది. షేక్ సానియా ఆఙ్రా అనే విద్యార్థినికి నీట్-2024లో 626 మార్కులు రాగా, ఆమె బీసీ-ఈ క్యాటగిరీ కింద అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకున్నారు. ఆమెకు అనంతపురం ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఓపెన్ క్యాటగిరీ కింద సీటు వచ్చింది. ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం జారీ చేసిన సీట్ల మ్యాట్రిక్స్ ప్రకారం కర్నూల్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎనిమిది బీసీ-ఈ క్యాటగిరీ సీట్లు ఉండగా, ఏడు మాత్రం భర్తీ చేసి, మరో సీటు జనరల్ ఓపెన్ మెరిట్ క్యాటగిరీకి మళ్లించారు. ఈ విషయమై షేక్ సానియా ఆఙ్రా శనివారం హైకోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. పిటిషనర్ తరపు న్యాయవాది ఠాగూర్ యాదవ్ వాదిస్తూ.. ఒకసారి సీట్ల కేటాయింపు ప్రారంభమైన తర్వాత సీట్ మ్యాట్రిక్స్ మార్చడానికి వీల్లేదన్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త

## మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** యావత్తు తెలంగాణ రైతుల పొలాలలో ఉన్న ట్రాన్స్ఫారంలు ఏదైనా కారణం చేత చెడిపోయినట్లయితే ఉచితంగా డిస్కమ్స్ విద్యుత్ విభాగం అధికారులే రిపేరు చేసి ఇవ్వనున్న తాజా నిర్ణయం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ సలహా కమిటీ సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు. రైతుల పొలాలలో చెడిపోయిన ట్రాన్స్ఫారంలను విద్యుత్ అధికారుల వాహనాలలో తరలించి, మరమ్మత్తులు చేసి తిరిగి అట్టి రైతు పొలాలలో ఏర్పాట్లు చేసే విధంగా విద్యుత్తు డిస్కమ్స్ అధికారులు నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ విషయమని అన్నారు. చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్లను తరలించే విషయంలో కానీ, బాగు చేసి తిరిగి రైతుల పొలాలలో ఏర్పాటు చేసే దానిలో రైతులు ఏ ఒక్కరికి రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదని పూర్తిగా ఉచితంగానే ఏర్పాట్లు చేస్తారని శశిధర్ రెడ్డి తెలిపారు. రైతులకు మేలు చేసే విధంగా విద్యుత్ అధికారులు తాజాగా తీసుకున్న నిర్ణయం రైతులకు మేలు జరిగే నిర్ణయం అని అన్నారు. ఒకవేళ విద్యుత్తు శాఖ అధికారుల వాహనాలు అందుబాటులో లేకపోతే ప్రైవేట్ వాహనాలలో అద్దెకు తీసుకొని చెడిపోయిన ట్రాన్స్ఫారంల లను బాగు చేసి అట్టి రైతుల పొలాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్ఫార్మర్ల రవాణా, మరమ్మత్తుల చార్జీలు కూడా విద్యుత్ అధికారులే భరించి రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ విషయమై చీఫ్ జనరల్ మేనేజర్ ఓ అండ్ ఎం జీవో కూడా రిలీజ్ చేశారని అన్నారు. ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిటీ తాజాగా తీసుకున్న నిర్ణయంతో కార్పొరేషన్ కు ఆర్థిక భారమైనప్పటికీ తెలంగాణ రైతుల పై ఆర్థిక భారం పడకూడదని రైతుల మేలుకోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు, మెదక్ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేషన్ కమిషన్ సలహాదారుల కమిటీ సభ్యులు పట్లోళ్ల శశిధర్ రెడ్డి తెలిపారు.




## తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు భారీ భద్రత.. ప్రత్యేక బస్సులు!

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు భారీ భద్రత ఏర్పాటు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. అభ్యర్థుల ఆందోళనతో అలర్ట్ అయిన అధికారులు.. 27 వరకు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:30 తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి అనుమతి ఉండదు. దివ్యాంగులకు ప్రత్యేకంగా గంట పాటు అదనపు సమయం కేటాయించనున్నారు అధికారులు. పరీక్ష హాల్, పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 31,383 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలుస్తోంది. మేడ్చల్ గ్రూప్-1 పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ విధించనున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం 46 పరీక్షా కేంద్రాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఏర్పాట్లు, పరీక్షలు నిర్వహించేందుకు సిద్దమైనట్లు తెలిపారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు మళ్ళీ జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే టీజీపీఎస్సీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సదుపాయం కూడా ఉంటుందని, అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# బాల్య వివాహం పిల్లల హక్కులను దోచుకుంటుంది అన్న సుప్రీంకోర్టు వ్యాఖ్యలను స్వాగతిస్తున్నా


బాల్య వివాహాలకు మేము దూరం అంటున్న మహిళలతో ప్రమాణం చేయిస్తున్న డాక్టర్ బండి సాయన్న



బాల్య వివాహాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం అంటున్న డాక్టర్ బండి సాయన్న శిష్యురాలు

## స్కోప్ అధ్యక్షుడు డా. బండి సాయన్న

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు బాల్య వివాహం పిల్లల హక్కులను దోచుకుంటుందని వ్యాఖ్యానించడమే, కాకుండా చట్టం అమలుకు, మార్గదర్శకాలను జారీ చేయడం "స్కోప్" అధ్యక్షుడిగా మనసు పూర్తిగా స్వాగతిస్తున్నానని డా. సాయన్న అన్నారు. భారత సుప్రీంకోర్టు బాల్య వివాహాలపై ఇచ్చిన తీర్పు పై ప్రభాత సూర్యుడి పత్రిక ప్రతినిధి తో మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పు, ఇవ్వడమే కాకుండా, చట్టం అమలుకు మార్గదర్శకాలను కూడా ఇవ్వడం భారత సమాజం ఆహ్వానించదగ్గ పరిణామమని అన్నారు. బాల్య వివాహాలు మైనర్ల జీవిత భాగస్వామి ని ఎంచుకోగల స్వేచ్ఛను ఉల్లంఘిస్తున్నాయని అన్నారు. ఈ తీర్పు 2030 నాటికి చిన్నపిల్లల వివాహం నుండి విముక్తి పొందడానికి సహాయపడుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏమాత్రం కాలయాపన చేయకుండా భారత సుప్రీంకోర్టు నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి పాలన చేయాలని అన్నారు. సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకా లలో పాఠశాలలు, మత సంస్థలు, పంచాయితీలు, బాల్య వివాహాలకి వ్యతిరేకంగా అవగాహన కలిగించే కేంద్రాలుగా పని పనిచేయాలని దృష్టి కలిగి ఉండాలని బండి సాయన్న అన్నారు. చట్టం అమలు విజయవంతం కావడానికి అనేక రంగాలలో సమన్వయం ఉండాలి, చట్టం అమలు చేసే వారికి శిక్షణ మరియు సామర్థ్యం, అభివృద్ధి అవసరం ఉండాలి అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడు అన్న మాటలను స్వాగతిస్తున్నానని అన్నారు.


డాక్టర్ బండి సాయన్న

## మరో 25 విమానాలకు బాంబు బెదిరింపులు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** భారత విమానాలకు నకిలీ బాంబు బెదిరింపులు కొనసాగుతున్నాయి. తాజాగా ఆదివారం 25 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇండిగో, విస్తారా, ఆకాశ ఎయిర్, ఎయిర్ ఇండియా సంస్థలకు చెందిన స్వదేశీ, విదేశీ విమాన సర్వీసులకు ఈ బెదిరింపులు వచ్చాయి. ఈ వారంలో ఇప్పటివరకు 90కి పైగా విమానాలకు ఇలా బెదిరింపులు వచ్చాయి. తాజా బెదిరింపుల దృష్ట్యా భద్రతా తనిఖీలు నిర్వహించామని ఇండిగో, విస్తారా సంస్థలు తెలిపాయి. చాలావరకు సామాజిక మాధ్యమాల ద్వారా వస్తున్న బాంబు బెదిరింపులను దృష్టిలో ఉంచుకొని పౌర విమానయాన భద్రత బ్యూరో శనివారం వివిధ విమానయాన సంస్థల ప్రతినిధులతో సమావేశం నిర్వహించింది. బూటకపు బాంబు బెదిరింపుల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించింది. నకిలీ బాంబు బెదిరింపు ఘటనలను నిరోధించడానికి అలాంటి బెదిరింపులకు పాల్పడే నేరస్థుల విమానయానాన్ని నిషేధించడంతో పాటు కఠిన నిబంధనలను అమలు చేయాలని పౌర విమానయాన శాఖ యోచిస్తున్నది.

# మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో మిత్రపక్షాలకు కాంగ్రెస్ పెద్దపీట!

### తక్కువ సీట్లలోనే పోటీ- ఆ ఎఫెక్ట్ వల్లేనా?
### హరియాణా, జమ్మూకశ్మీర్ ఎన్నికల ఎఫెక్ట్
### మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుపై తగ్గిన కాంగ్రెస్
### మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లో
### గతంలో కంటే తక్కువ సీట్లలో పోటీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఇటీవలే జరిగిన హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో దెబ్బతిన్న కాంగ్రెస్, మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుపై ఆచితూచి వ్యవహరిస్తోంది. మహారాష్ట్ర, ఝార్ఖండ్ ఎన్నికల్లో బీజేపీని నిలువరించేందుకు తక్కువ సీట్లలో పోటీకి సిద్ధమవుతోంది. అలాగే బీజేపీని ఢీకొట్టే వ్యూహాలను సిద్ధం చేస్తోంది.

**తక్కువ సీట్లలో పోటీ**

మహారాష్ట్రలో ఉన్న 288 సీట్లలో గతంలో హస్తం పార్టీ 125 సీట్లు ఆశించింది. అయితే హరియాణా, జమ్ముకశ్మీర్ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవం నేపథ్యంలో కాంగ్రెస్ 105-110 సీట్లలో పోటీకి సిద్ధమైనట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మిత్రపక్షాలైన శివసేన(యూబీటీ), ఎన్‌సీపీ(ఎస్‌పీ), సమాజ్ వాదీ పార్టీతో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నాయి. మిత్రపక్షాలకు సానుకూల సంకేతం పంపేందుకు తమ సీట్లను తగ్గించుకున్నామని వెల్లడించాయి.

**2019లో కన్నా తక్కువే**

2019లో జరిగిన ఝార్కండ్‌లో అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం కూటమితో కలిసి కాంగ్రెస్ బరిలోకి దిగింది. అప్పట్లో కాంగ్రెస్ 31 సీట్లలో తమ అభ్యర్థులను పోటీకి దింపింది. అయితే ఇటీవల కాలంలో తమకు 33 సీట్లను ఇవ్వాలని కోరింది. అయితే తాజాగా మనసు మార్చుకుని, 29 సీట్లకే ఓకే చెప్పినట్లు తెలుస్తోంది.

**ఎక్కువ సీట్లు ఆశిస్తున్న జేఎంఎం**

2019 అసెంబ్లీ ఎన్నికల్లో జేఎంఎం 43 స్థానాల్లో బరిలోకి దిగగా, తాజాగా మరో రెండు స్థానాలను అదనంగా ఆశిస్తోంది. వాటిని బీజేపీ, ఏజేఎస్‌యూ నుంచి జేఎంఎంలో చేరిన కేదార్ హజ్రా, చందన్ కియారీలకు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఆర్‌జేడీ 2019లో 7 స్థానాల్లో పోటీ చేయగా, తాజా ఎన్నికల్లో 5 సీట్లలో బరిలోకి దిగే అవకాశం ఉంది. అలాగే సీపీఎం(ఎంఎల్) 4 సీట్లు దక్కనున్నాయి.

**సోరేన్‌తో రాహుల్ చర్చలు**

కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం ఝార్కండ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో సీట్ల సర్దుబాటుపై జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్ తో చర్చలు జరిపారని తెలుస్తోంది. అలాగే ఆర్‌జేడీ నేత తేజస్వీ యాదవ్, సీపీఐ(ఎంఎల్) నేతలు అరూప్ ఛటర్జీ, బబ్లూ మహతోతో పొత్తుపై హేమంత్ సోరెన్ చర్చించినట్లు కాంగ్రెస్ నాయకుడు ఒకరు తెలిపారు.

**'గిరిజనుల మనోభావాలను బీజేపీ దెబ్బతీసింది'**

సీట్ల పంపకం జరగకముందే, సంకీర్ణ ప్రభుత్వ విజయాన్ని ఓటర్లకు వివరించేందుకు కూటమి రంగంలోకి దిగిందని ఏఐసీసీ, ఝార□ండ్ ఎన్నికల ఇన్‌ఛార్జ్ సప్తగిరి ఉలక ఈటీవీ భారత్‌తో చెప్పారు. గత కొన్నాళ్లుగా జేఎంఎం- కాంగ్రెస్ కూటమి పేదలకు అండగా ఉ ండేందుకు అనేక చర్యలు తీసుకుందని, వాటిని ప్రచారం చేస్తున్నామని తెలిపారు. అధికార కూటమిని అస్థిరపరచడం ద్వారా గిరిజనుల మనోభావాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నించిందని పేర్కొన్నారు.

**ఉద్ధవ్‌తో చర్చలు**

మరోవైపు, మహారాష్ట్రలోనూ మిత్రపక్షాలతో సీట్ల పంపకంపై కాంగ్రెస్ తగ్గినట్లు తెలుస్తోంది. శివసేన (యూబీటీ) నేత ఉద్ధవ్ ఠాక్రేతో కాంగ్రెస్ నేత, మహారాష్ట్ర ఎన్నికల ఇన్ ఛార్జ్ రమేశ్ చెన్నితాల ముంబయిలో సీట్ల సర్దుబాటుపై చర్చలు జరిపారు. విదర్భ ప్రాంతంలో కాంగ్రెస్ బలంగా ఉందని, అక్కడ తమకు ఎక్కువ సీట్లను కేటాయించాలని కోరారు. మహారాష్ట్రలో మిత్రపక్షాల మధ్య సీట్ల సర్దుబాటుపై చర్చలు చివరి దశలో ఉన్నాయని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. మరికొద్ది రోజుల్లో కూటమి పార్టీలు పోటీ చేసే స్థానాలను ప్రకటిస్తామని, ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడిగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## భారత్‌తో కయ్యం.. ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్న మాల్దీవులు!



**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** మాల్దీవులు ఆర్థిక సంక్షోభంతో అల్లాడుతున్నది. ఆ దేశం పర్యాటకరంగంపైనే ఆధారపడి ఉన్నది. అయితే, గతకొద్ది ఆ దేశానికి పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గింది. దాంతో విదేశీ కరెన్సీకి భారీగా కొరత ఏప్పడింది. మాల్దీవులు ఇప్పుడు విదేశీ కరెన్సీకి సంబంధించి కొత్త నిబంధనలను రూపొందించింది. విదేశీ కరెన్సీ ద్వారా లావాదేవీల పద్ధతులు పరిమితం చేసింది. అలాగే, పర్యాటక సంస్థలు, బ్యాంకుల్లో విదేశీ మారకద్రవ్య నియంత్రణను నిర్బంధంగా అమలు చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా మాల్దీవుల ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుండడం గమనార్హం. ముఖ్యంగా భారత్‌తో సంబంధాల నేపథ్యంలో మాల్దీవులు ఆర్థిక పరిస్థితి పతనమైంది. నిజానికి మాల్దీవుల నుంచి 'ఇండియా ఔట్' క్యాంపెయిన్ నిర్వహించి అధికారంలోకి వచ్చిన మహ్మద్ ముయిజ్జు ప్రభుత్వ విధానాలతో మాల్దీవులను సందర్శించే పర్యాటకుల సంఖ్య భారీగా తగ్గిపోయింది.

# ఇప్పుడు రుణమాఫీ లేదు, బోనస్ లేదు, రైతు భరోసా ఏదీ లేదు: కేటీఆర్

**హైదరాబాద్, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఇబ్రహీంపట్నంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో నిర్వహించిన దసరా సమ్మేళనం అలయ్ బలయ్ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ వాళ్లు అడ్డగోలుగా హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వాళ్ల పాలనలో ఈ సారి దసరా దసరా లెక్క లేదు, బతుకమ్మ, వినాయక చవితి పండుగలు గతంలో మాదిరిగా జరగలేదన్నారు. రెండు పంటలకు కాదు మూడు పంటలకు రైతు బంధు ఇవ్వాలని రేవంత్ రెడ్డి గతంలో అన్నాడని, కేసీఆర్ ముష్టి రూ. 10 వేలు ఇస్తున్నాడు. మేము అధికారంలోకి వస్తే రూ. 15 వేలు ఇస్తా అన్నాడన్నారు. కానీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చావు కబురు చల్లగా చెప్పిండని, నాట్లు కాదు కోతలు కూడా అయిపోతున్నాయి%ౌ%రైతు భరోసా ఏదీ అంటే%ౌ% ఈ ఖరీఫ్ సీజన్ కు పైసలు లేవు అన్నాడని కేటీఆర్ మండిపడ్డారు. మేము ఖరీఫ్ రైతు భరోసా ఎగగొడుతున్నామని సిగ్గు లేకుండా చెప్పిండని కేటీఆర్ ధ్వజమెత్తారు. 15 వేలు ఎస్తా అన్న సిపాయి%ౌ% ఇప్పుడు 10 వేలు కూడా వేసే పరిస్థితి లేక తప్పించుకుంటున్నాడని, బీఆర్ఎస్ అంటేనే భారతీయ రైతు సమితి. మేము ఎలాగు రైతుల కోసం పోరాటం చేస్తామన్నారు కేటీఆర్. కానీ రైతు సంఘాలు ఎందుకు మూగబోయాయి.. కమ్యూనిస్టులు ఎక్కడ పోయారని ఆయన అన్నారు.

అంతేకాకుండా..'ఎన్నికలకు ముందు రైతు కూలీలు, కౌలు రైతులకు ఆర్థిక సాయం అన్నాడు. బోనస్ అని బోగస్ మాటలు చెప్పిండు రేవంత్ రెడ్డి. ఇప్పుడు రుణమాఫీ లేదు, బోనస్ లేదు, రైతు భరోసా ఏదీ లేదు. ప్రజలను పట్టించుకోకుండా 25 సార్లు ఢిల్లీకి పోయి 25 పైసలు కూడా తేలేదు. రాష్ట్రం మొత్తాన్ని ఆగం చేస్తున్నాడు. అశోక్ నగర్ లో పిల్లలు ఆందోళన చేస్తున్నది సోషల్ మీడియాలో చూస్తున్నాం. మెయిన్ మీడియాలో చూపిస్తలేరు. ఇదే రాహుల్ గాంధీ %రేవంత్ రెడ్డి వచ్చి అశోక్ నగర్ లో గతేడాది విద్యార్థులకు భరోసా ఇచ్చారు. ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. మరో రెండు నెలలు గడిస్తే ఏడాది అవుతది. ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు. పిల్లలకు ఉద్యోగాల సంగతేమో కానీ%ౌ%రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. రిజర్వేషన్ల విషయంలో



కూడా వీళ్లు ఇచ్చిన జీవో 29 తో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతుంది. ఇప్పుడు పిల్లలను కొడుతున్న పోలీసులు జాగ్రత్తగా ఉండాలె. అందులోంచే మీ బాస్ లు వస్తారన్న విషయం గుర్తు పెట్టుకోవాలి. గతంలో మనం చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి వాళ్లతోనే కొట్లాడి తెలంగాణ తెచ్చుకున్నాం. ఈ చిట్టి నాయుడు ఎంత ? చిట్టి నాయుడుకు ఏం తెలియదు. తిట్టుమంటే మాత్రం తిడుతాడు. ఫ్రీ బస్ అన్నాడు. ఆ ఫ్రీ బస్ లలో ఆడోళ్లు కొట్టుకునే పరిస్థితి వచ్చింది. ఒకటి, రెండు కాదు అన్ని అబద్దాల హామీలే. రేవంత్ రెడ్డి 11 నెలల్లో చేసిన ఒక్క మంచి పని అయినా చేసిండా ? మంత్రిగా కూడా అనుభవం లేదు కదా ఏం చేస్తావంటే ఏముంది గుంపు మేస్త్రి మాదిరిగా పని చేస్తా అన్నాడు. ఇప్పుడేమో అందరీ ఇళ్లను కూలగొడుతున్నాడు.

సోనియాగాంధీని బలిదేవత అన్నాడు. రాహుల్ గాంధీ ని ముద్దపప్పు అన్నాడు. కాంగ్రెస్ పార్టీ ని ఏ టూ జడ్ కుంభకోణాల పార్టీ అన్నాడు. ఇప్పుడు సోనియా గాంధీ దేవత అంటున్నాడు. మోసం చేస్తానని రేవంత్ రెడ్డి ముందే చెప్పిండు. ఆయనను అనటానికి ఏమీ లేదు. ఓడిపోవటానికి మనం కూడా కొన్ని చిన్న తప్పులు చేశాం. కానీ ఒక్కోసారి ఓటమి కూడా మన మంచికే. దసరా రోజు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మోసపోయామంటూ బాధపడ్డారు. ప్రతి ఒక్కరూ కేసీఆర్ గారిని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ వస్తే రైతు బంధుకు రాం రాం, దళిత బంధు కు జై భీమ్ అంటారని కేసీఆర్ గారు ముందే చెప్పారు. ఇప్పుడు అలాగే చేస్తున్నారు. వీళ్లు మళ్ల కూడా రైతు భరోసా ఇచ్చుడు అనుమానమే. రైతు బంధును ఇచ్చే గొట్టే కుట్ర చేస్తున్న లంగలు వీళ్లు. విప్రో సీఈఓ సత్య నాదెళ్ల అని అంటాడు. ఆయన ఏమీ మాట్లాడుతున్నాడో కూడా తెలియటం లేదు. ఏమన్నా అంటే నీ ఇళ్లు కూలగొడుతా అంటాడు. నీకు అంత ఊబలాటం ఉంటే%ౌ%నా ఇళ్లు చట్టానికి వ్యతిరేకంగా ఉంటే కూలగొట్టాలంటే కూలగొట్టు. నా ఇళ్లు కూలగొడితే నీ కళ్లు చల్లబడుతాయంటే కూలగొట్టు. కానీ పేదల ఇళ్ల జోలికి వెళ్లకు. మూసీ ప్రక్షాళణ కోసం ఎస్టీపీలు కట్టాం. గోదావరి నీళ్లను అనుసంధానం చేసే పని మేమే చేశాం. ఇంకా ఏం అవసరముందని మూసీకి అన్ని పైసలు ఖర్చుపెట్టటం? మీ సోకులు, ఢిల్లీ కి పైసల కోసం మాత్రమే మీరు మూసీ అనే పని పెట్టుకున్నారు. కాలుష్యం లేకుండా గ్రీన్ ఫార్మాసిటి నిర్మించేందుకు కేసీఆర్ గారు కృషి చేశారు. ఎనిమిదేళ్లు కష్టపడి రైతులను ఒప్పించి, మెప్పించి 14 వేల ఎకరాలు సేకరించాం. కోమటి రెడ్డి, కోదండ రెడ్డి, సీతక్క, రేవంత్ రెడ్డి మీ భూములు గుంజుకుంటున్నారంటూ అప్పుడు తప్పుడు ప్రచారం చేశారు. మేము అధికారంలోకి వస్తే మీ భూములు మీకు ఇస్తామంటూ హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఫార్మా సిటీ రద్దు చేశామన్నారు. మరి మీ భూమలు మీకు ఇవ్వాలి కదా? చట్టం ప్రకారం ఫార్మాసిటీ కోసం తీసుకున్న భూములను వేరే దానికి వాడటానికి వీలు లేదు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి కోర్టును కూడా తప్పుదోవ పట్టిస్తున్నాడు. ఈ ప్రభుత్వం ఎంత దొంగ ప్రభుత్వమో వాళ్లు కోర్టుకు చెప్పిన మాటలను బట్టి అర్థం చేసుకోవాలె. ఇక్కడ ఫార్మా సిటీ రద్దైందంటారు. కోర్టులో మాత్రం ఫార్మా సిటీ ఉందని అంటున్నారు. ఫోర్త్ సిటీ కోసం నాలుగు ఇంచుల భూమిని కూడా సేకరించలేదు. మరి ఫార్మాసిటీ రద్దు చేస్తే%ౌ%ఫోర్త్ సిటీ ఎలా నిర్మిస్తారు. అన్ని దొంగ మాటలే. నిన్ను వదిలిపెట్టం, అసెంబ్లీలో, కోర్టులో, ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తూనే ఉంటాం. ఫార్మాసిటీ విషయంలో హైకోర్టులో న్యాయం దొరకకపోతే సుప్రీంకోర్టుకు కూడా వెళ్తాం. గల్లీ, గల్లీ తిరిగి రేవంత్ రెడ్డి మోసాలను ప్రజలకు వివరిస్తాం. కట్టేదుంటే దమ్ముంటే ఫార్మా సిటీ కట్టు. లేదంటే వాళ్ల భూమి వాళ్లకు ఇచ్చేయి. కానీ రియల్ ఎస్టేట్ దందా చేస్తా%ౌ%నా వాళ్లకు భూములు కట్టబెడుతా అంటే బీఆర్ఎస్ పార్టీ ఊరుకోదు.' అని కేటీఆర్ అన్నారు.

# తిరుమలలో ఇకపై ట్రాఫిక్ సమస్యకు చెక్

## సూపర్‌గా ప్లాన్ చేసిన టీటీడీ



**తిరుమల, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** తిరుమలలో పెరిగిపోతున్న వాహనాల రద్దీని నియంత్రించేందుకు అత్యవసరంగా ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్మెంట్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు టీటీడీ అడిషనల్ ఈఓ వెంకయ్య చౌదరి సూచించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో ఇటీవల టీటీడీ సీవీఎస్వో శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడలతో కలిసి టీటీడీ, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ఆయన తిరుమల ట్రాఫిక్ మేనేజ్మెంట్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తిరుమల ట్రాఫిక్ మేనేజ్మెంట్‌పై స్వల్ప కాలిక, దీర్ఘకాలిక ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈఓ మాట్లాడుతూ తిరుమలలో ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. టీటీడీ, విజిలెన్స్, పోలీసులు, ఆర్టీఏ, టౌన్ ప్లానింగ్, ఏపీఎస్ ఆర్టీసీ, టీటీడీ ఇంజినీరింగ్, రెవెన్యూ, ట్రాన్స్ పోర్ట్ జీఎంలు కమిటీ గా ఏర్పడి వారం రోజుల లోపు సమస్యలను గుర్తించి పరిష్కారానికి సలహాలు, సూచనలు అందివ్వాలన్నారు.

# మహారాష్ట్రలో ఎన్నికల వేడి

## కాంగ్రెస్ , శివసేన ఉద్ధవ్ వర్గం మధ్య విభేదాలు!

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** మహారాష్ట్రలో ఎన్నికల వేడి మరింత రాజుకుంది. అయినప్పటికి మహా వికాస్ అఘాడి కూటమిలో సీట్ల సర్దుబాటు ఇంకా కొలిక్కి రాలేదు.. కాంగ్రెస్, శివసేన ఉద్ధవ్ వర్గం మధ్య విభేదాలు రచ్చకెక్కాయి. రెండు పార్టీల మధ్య పొత్తు చర్చలు ముందుకుసాగడం లేదు. దీంతో ఉద్ధవ్ ఠాక్రే తన నివాసంలో అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి పార్టీ అగ్రనేతలంతా హాజరయ్యారు. ఎన్నికలకు సంబంధించి ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు పార్టీ వర్గాలు వెల్లడించాయి. పీసీసీ చీఫ్ నానా పటోలే చర్చల్లో పాల్గొంటే బాయ్‌కాట్ చేస్తామని ఉద్ధవ్ వర్గం ఇప్పటికే ప్రకటిం చింది. ఈ రెండు పార్టీల మధ్య సీట్ల పంపకం, పలు విషయా లపై క్లారిటీ కోసం.. శరద్ పవార్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది.. విపక్ష కూటమిలో విభేదాలను పరిష్కరించడానికి శరద్ పవార్ మధ్యవర్తిత్వం వహించనున్నట్లు పేర్కొంటున్నారు.

### సంజయ్ రౌత్ తీరుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

మహా వికాస్ అఘాడి కూటమికి సంబంధించి 200 సీట్లపై ఏకాభిప్రాయం కుదిరిందని న్సీపీ నేత శరద్‌పవార్ ప్రకటించారు. కాని వాస్తవ పరిస్థితి అలా కన్పించడం లేదు. శివసేన ఉద్ధవ్ వర్గం కీలక నేత సంజయ్ రౌత్ తీరుపై మహారాష్ట్ర కాంగ్రెస్ నేతలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఉద్ధవ్ ఠాక్రేను సంజయ్ రౌత్ కంట్రోల్ చేస్తున్నారని, పొత్తు చర్చలు ముందుకు సాగకుండా అడ్డుకుంటున్నారని మహారాష్ట్ర పీసీసీ చీఫ్ నానా పటోలే తీవ్ర ఆరోపణలు చేశారు. అయినప్పటికి ఉద్ధవ్ పార్టీ అంతర్గత వ్యవహారంలో తాము జోక్యం చేసుకోమన్నారు. అయితే పైకి మాత్రం తమ కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని ఉద్ధవ్ వర్గం నేతలు చెబుతున్నారు.

కాంగ్రెస్ పార్టీ కూడా మహారాష్ట్ర ఎన్నికలకు సంబంధించి ఢిల్లీలో సీఈసీ సమావేశం సోమవారం జరుగుతుంది. అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశంలో తుది నిర్ణయం తీసుకుంటారు. రెండు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని మహారాష్ట్ర కాంగ్రెస్ ఇంఛార్జ్ రమేశ్ చెన్నితల తెలిపారు. అయితే ఎన్ని సీట్లలో పార్టీ పోటీ చేస్తుందన్న విషయంపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలతో తీవ్ర నిరాశలో ఉన్న కాంగ్రెస్ నేతలు అక్కడ చేసిన పొరపాట్లను మహారాష్ట్రలో రిపీట్ కాకుండా చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. మిత్రపక్షాలతో సీట్ల సర్దుబాటుతో పాటు , పార్టీ అంతర్గత కలహాలపై ఎటువంటి కామెంట్స్ చేయరాదని ఇప్పటికే కాంగ్రెస్ నేతలకు కాంగ్రెస్ హైకమాండ్ గట్టి వార్నింగ్ ఇచ్చింది.

### 99 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితా

మహా వికాస్ అఘాడి కూటమి ఇంకా సీట్లను ఖరారు చేయలేదు. కాని అభ్యర్థులను ప్రకటించడంలో బీజేపీ అందరికంటే ముందుంది. 99 మంది అభ్యర్థులతో బీజేపీ తొలి జాబితా విడుదల చేసింది. నాగ్‌పూర్ సౌత్ వెస్ట్ సీటు నుంచి డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ పోటీ చేస్తున్నారు. మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ భావన్‌కులే కామ్టీ సీటు నుంచి పోటీ చేస్తున్నారు.



# ఏపీ ప్రజలకు దీపావళి కానుక

## దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం

## మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటన

**అమరావతి, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** ఏపీ ప్రజలకు ప్రభుత్వం దీపావళి కానుక.. మంత్రి కీలక ప్రకటన.. ఏడాదికి రూ.3000 కోట్లతో అమలు.. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఏపీ ప్రభుత్వం దీపావళి కానుక ప్రకటించింది. ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న శుభవార్తను వినిపించింది. దీపావళి నుంచి ఏపీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం కానుంది. ఈ విషయాన్ని ఏపీ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఎన్నికల సమయంలో టీడీపీ కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమల్లో భాగంగా దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. గుంటూరు జిల్లా తెనాలి మండలంలోని సంగంజాగర్లమూడిలో నాదెండ్ల మనోహర్ పర్యటించారు. ఈ గ్రామంలో నిర్వహించిన పల్లె పండుగ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నాదెండ్ల మనోహర్.. ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభ తేదీపైనా క్లారిటీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని నాదెండ్ల మనోహర్ చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు వచ్చినప్పటికీ.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.. హామీల విషయంలో వెనుకడుగు వేయరని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం దీపావళి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభిస్తామన్న నాదెండ్ల మనోహర్.. వచ్చే మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభిస్తుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా కోటీ 40 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారన్న నాదెండ్ల మనోహర్.. ప్రతి కుటుంబానికి ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ చేస్తామన్నారు. ఈ పథకం అమలు కోసం ఏపీ ప్రభుత్వంపై ఏడాదికి రూ.3000 కోట్లు భారం పడుతుందని చెప్పారు.

### శారదం పీఠం భూములు వెనక్కి తీసుకోవాలి: విదసం

మరోవైపు ఏపీ కేబినెట్ అక్టోబర్ 23న భేటీ కానుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన అక్టోబర్ 23వ తేదీ ఉదయం 11 గంటలకు కేబినెట్ భేటీ జరగనుంది. ఈ భేటీలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం అమలుకు ఆమోదం తెలపనున్నారు. అలాగే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ అమలుపైనా చర్చించనున్నట్లు సమాచారం. ఏపీలో చెత్త పన్ను రద్దు, వరద ప్రభావిత ప్రాంతాలవాసుల రుణాల రీషెడ్యూల్, పాలకమండళ్ల నియామకంలో చట్ట సవరణ వంటి విషయాలపైనా మంత్రివర్గం చర్చించనున్నట్లు తెలిసింది. మంత్రివర్గ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై ప్రతిపాదనలు పంపాలని ఇప్పటికే సీఎస్ అన్ని శాఖలకు లేఖలు కూడా రాశారు.

# కల్తీ మద్యం తాగి 37 మంది మరణం

## పోలీసు శాఖ భారీ నిర్ణయం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 20 (ప్రభాత సూర్యుడు):** బీహార్‌లోని సివాన్, సరన్, గోపాల్‌గంజ్ జిల్లాల్లో కల్తీ మద్యం తాగి మరణించిన కేసుల్లో ఇద్దరు పోలీసులను సస్పెండ్ చేయగా, ఏడుగురు మహిళలు సహా 21 మందిని అరెస్టు చేశారు. ఈ మేరకు ఆదివారం అధికారులు సమాచారం అందించారు. మూడు జిల్లాల్లో విషపూరితమైన మద్యం తాగి 37 మంది చనిపోయారని చెప్పారు. మస్రాఖ్ పోలీస్ స్టేషన్ ఇన్‌ఛార్జ్, భగవాన్‌పూర్ అవుట్‌పోస్ట్‌లో పోస్ట్ చేయబడిన మరో పోలీసు అధికారి తమ అధికార పరిధిలో అనుమానాస్పద మద్యం సేవించడం వల్ల మరణాలకు సంబంధించి విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు సస్పెండ్ చేయబడ్డారు. సరన్ రేంజ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డిఐజి) నీలేష్ కుమార్ మాట్లాడుతూ.. 'మస్రాఖ్, భగవాన్‌పూర్ హాట్‌ల ఎస్‌హెచ్‌ఓలను తక్షణమే సస్పెండ్ చేసినట్లు తెలిపారు. ఇది కాకుండా మఘర్, ఔరియా, ఇబ్రహీంపూర్ ప్రాంతాలకు చెందిన ముగ్గురు వాచ్‌మెన్‌లను ఇప్పటికే సస్పెండ్ చేశారు. అయితే తాజాగా ఉత్తరప్రదేశ్ నుంచి తీసుకొచ్చిన ప్రాణాంతక రసాయనం వల్లే ఈ ఘటన జరిగినట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. ఇందులో కొరియర్ కంపెనీ పాత్ర కూడా వెలుగులోకి వచ్చిందని, దీనిపై కూడా విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో త్వరితగతిన విచారణ జరుపుతామని డీఐజీ వెల్లడించారు. ఇదిలా ఉండగా.. అక్టోబరు 15న సివాన్, సారణ్ జిల్లాలకు చెందిన కొందరు కల్తీ మద్యం తాగి తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. వారి ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ ఇప్పటివరకు 37 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొందరి పరిస్థితి విషమంగా మారింది. కల్తీ మద్యం విక్రయాలపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన పంచాయతీ బీట్ పోలీసు అధికారులను ఇటీవల సస్పెండ్ చేశారు. బిహార్‌లో మద్యం విక్రయాలపై 2016లోనే నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. కల్తీ మద్యం కారణంగా వందల మంది ప్రాణాలు కోల్పోయారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# నల్ల మిరియాలతో ఈ సమస్యలన్నీ దూరం

**నల్ల మిరియాలు.. చూడ్డానికి చిన్నగా ఉండే ఈ మిరియాల్లో ఎన్నో అద్భుత గుణాలున్నాయి. అవేంటో తెలుసుకోండి.**



వర్షాకాలం వచ్చిందంటే చాలు ఎన్నో ఆరోగ్య సమస్యలొస్తాయి. వీటి నుంచి మనల్ని మనం కాపాడుకోవాలంటే డైట్‌లో కొన్ని యాడ్ చేసుకోవాలి. వీటి వల్ల ఈ సీజన్‌లో వచ్చే సీజనల్ సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. అందులో భాగంగా మిరియాలని యాడ్ చేసుకోవడం వల్ల ఏ లాభాలున్నాయో తెలుసుకోండి.

**జీర్ణక్రియ..**
వర్షాకాలంలో అజీర్ణం, ఉబ్బరం, కడుపులో అసౌకర్యం, జీర్ణ సమస్యలు సర్వసాధారణం. నల్ల మిరియాలు కడుపులో హైడ్రోక్లోరిక్ యాసిడ్ స్రావాన్ని పెంచి జీర్ణక్రియని ప్రోత్సహిస్తుంది. ఇది ఆహారాన్ని విచ్ఛిన్నం చేసి పోషకాల శోషణని పెంచుతుంది. అదనంగా, నల్ల మిరియాలు కార్మినేటివ్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి ఆపానవాయువుని తగ్గిస్తుంది. ప్రేగు ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.


**ఇన్ఫెక్షన్స్ నుండి రక్షణగా..**
వర్షాకాలంలో బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా ఇన్ఫెక్షన్స్ సోకుతాయి. నల్ల మిరియాలు తీసుకుంటే యాంటీ మైక్రోబయల్ లక్షణాలు కలిగి ఉంటాయి. ఇవి వివిధ వ్యాధికారక కారకాల పెరుగుదలని నిరోధించగలవు. ఇది సహజ యాంటీ బయాటిక్‌గా పనిచేస్తుంది. హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలని నివారిస్తుంది. ఇన్ఫెక్షన్స్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. నల్ల మిరియాల కారణంగా సూక్ష్మజీవుల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు.

**పోషకాల శోషణని..**
మనం శరీరంలో పోషకాల జీవ లభ్యతని పెంపొందించడంలో నల్ల మిరియాలు కీ రోల్ పోషిస్తుంది. ఇది పైపెరిన్ అనే సమ్మేళనాలని కలిగి ఉంటుంది. ఇది విటమిన్స్, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్స్ వంటి వివిధ పోషకాల శోషణని మెరుగుపరుస్తుంది. మీ భోజనంలో నల్ల మిరియాలని యాడ్ చేయడం వల్ల మన ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తుంది.

**జలుబు, జ్వరం..**
వర్షాకాలం వచ్చిందంటే చాలా మందికి జలుబు, జ్వరంతో బాధపడతారు. మిరియాలు తీసుకుంటే వీటన్నింటి నుంచి రిలీఫ్ ఉంటుంది. నల్ల మిరియాలను డైట్‌లో చేయడం, గోరువెచ్చని నీటిలో మిరియాల పొడి కలిపి తీసుకుంటే వీటి వల్ల రిలాక్సేషన్ ఉంటుంది.

**ఇమ్యూనిటీ..**
బ్లాక్ పెప్పర్‌లో రిచ్ యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్ సిలు ఉంటాయి. ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తాయి. వర్షాకాలంలో వీటిని తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్స్ దూరమవుతాయి. ఇది ఇమ్యూనిటిని బలంగా చేసి భయంకర ఆరోగ్య సమస్యల కారణంగా మనం బాధపడకుండా మనల్ని బలంగా చేస్తాయి.

**కీళ్ళ నొప్పులు..**
వర్షాకాలంలో కీళ్ళనొప్పులు, వాపులు వంటి వాపు సంబంధిత సమస్యలు తగ్గుతాయి. నల్ల మిరియాలని తీసుకుంటే శోథ నిరోధక లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులో పైపెరిన్ మంటను తగ్గించి, నొప్పిని తగ్గిస్తుంది. మీ ఆహారంలో నల్ల మిరియాలని చేర్చితే మంటని ఎదర్కోవడంలో, కీళ్ళ ఆరోగ్యాన్ని కాపాడుతుంది.



# గుండె, కిడ్నీలపై ఎఫెక్ట్ చూపే హైబీపీ

## తగ్గేందుకు ఇలా చేయాల్సిందే

**గుండె సమస్యలు రావడానికి కారణాల్లో హైపర్ టెన్షన్ కూడా ఒకటి. అధిక రక్తపోటు కారణంగా గుండెపై ఎలాంటి ప్రభావం పడుతుంది. దీని వల్ల ఏయే సమస్యలొస్తాయి. వాటి నుంచి మనల్ని మనం ఎలా కాపాడుకోవాలో తెలుసుకోండి.**

**హైపర్ టెన్షన్ అంటే..**
శరీరంలోని రక్తం స్పీడ్‌గా ధమనుల గోడలవైపు వెళ్తే హైపర్ టెన్షన్ అంటారు. హైపర్ టెన్షన్ అనేది రక్తనాళాల్లో ఒత్తిడిని పెంచుతుంది. ఇది 140/90mmHg లేదా అంతకంటే ఎక్కువగా ఉంటుంది. బీపి రీడింగ్ 140 దాటినప్పుడు అది హైబీపి అని చెప్పొచ్చు. దీనికి వయసు, తీసుకునే ఫుడ్, ఆల్కహాల్ తీసుకోవడం, పొగాకు వాడకం వంటి కారణాలు ఉంటాయి.

**రక్తపోటు తగ్గాలంటే ఎలా ఫుడ్ తీసుకోవాలి**
హైపర్ టెన్షన్ అనేది కేవలం గుండె సమస్యేనా..
గుండె జబ్బులు రావడానికి కారణాల్లో హైపర్ టెన్షన్ ఓ కారణం. అదే విధంగా, కేవలం గుండెకే ప్రమాదం కాదు. కిడ్నీలు కూడా ఎపెక్ట్ అవుతాయి. దీనికి కారణాలు ఏంటంటే..

బాడీలోని లిక్విడ్స్, ఎలక్ట్రోలైట్స్‌ని బ్యాలెన్స్ చేయడం ద్వారా బీపిని కంట్రోల్ చేయడంలో కిడ్నీలు కీ రోల్ పోషిస్తాయి.
కిడ్నీలు సరిగా పరిచేయకపోతే హైబీపి పెరుగుతుంది.
మూత్రపిండాలకి రక్తాన్ని సరఫరా చేసే ధమనులు ఇరుగ్గా మారిని హైబీపి వస్తుంది.
కిడ్నీల సమస్యలకి హైబీపి కారణమవుతుంది.
దెబ్బతిన్న కిడ్నీలు రక్తాన్ని సరిగ్గా ఫిల్టర్ చేయలేవు. దీని వల్ల ద్రవం నిలుపుదల, రక్తపోటు పెరుగుతుంది.
హైపర్ టెన్షన్ కారణంగా కిడ్నీలపై ఎఫెక్ట్ అయితే ఈ లక్షణాలు ఉంటాయి..
కాళ్ళు, చీలమండలు, పాదాల్లో వాపు ఉంటుంది.
మూత్రపిండాల సమస్యల కారణంగా ద్రవాలు నిలుస్తాయి.



మూత్రంలో నురగ వస్తుంది.
రాత్రుళ్ళు ఎక్కువగా మూత్రం వస్తుంటుంది.
మూత్రం ఎర్రని రంగులో వస్తుంటుంది.
అలసట, బలహీనంగా ఉంటాయి.
సమస్య తగ్గేందుకు..
సమస్య తగ్గేందుకు..

**గుండె, కిడ్నీలని కాపాడుకునేందుకు ఏం చేయాలంటే..**
రెగ్యులర్‌గా చెకప్ చేయించుకోవాలి. బీపిని చెక్‌చేస్తుండాలి.
కిడ్నీలు వ్యర్థాలను ఫిల్టర్ చేసేందుకు పుష్కలంగా నీరు తాగాలి.
బ్యాలెన్స్‌డ్ డైట్.. తక్కువగ సోడియం తీసుకోవాలి, పండ్లు కూరగాయలు, హెూల్ గ్రెయిన్స్ ఎక్కువగా తీసుకోవాలి.
రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాలి. హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి.
ఆల్కహాల్, స్మోకింగ్‌ని తగ్గించాలి. ఈ రెండూ కూడా బీపి, కిడ్నీ సమస్యల్ని పెంచుతాయి.

**హైబీపి ఉంటే ఏం చేయాలి?**
ముందుగా సమస్య ఉందని గమనించినప్పుడు నెఫ్రాలజిస్ట్‌ని కలవండి.
ట్రీట్‌మెంట్ తీసుకుంటూ హెల్దీ డైట్, లైఫ్‌స్టైల్ చేంజెస్ చేయండి.
బీపిని చెక్ చేసుకోవాలి.
ఏ సమస్య ఉన్నా డాక్టర్‌కి తెలియజేయాలి.
సమస్యని తగ్గించుకునేందుకు డాక్టర్ ఇచ్చే సలహాలు తప్పకుండా పాటించాలి.
హైపర్ టెన్షన్ అనేది గుండె సమస్యలకంటే ప్రమాదకరం. దీని వల్ల కిడ్నీలు కూడా ఎఫెక్ట్ అవుతాయి. కాబట్టి, సమస్యని తగ్గించుకునేందుకు హెల్దీ డైట్ ఫాలో అవుతుంది. మంచి లైఫ్‌స్టైల్‌ని మెంటెయిన్ చేయాలి. కిడ్నీలను కూడా కాపాడుకునే ప్రయత్నం చేయండి.

# బరువు తగ్గాలంటే ఈ డైట్ ఫాలో అవ్వండి




ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్.. ఈ మధ్యకాలంలో బరువు తగ్గడానికి ఫుల్ పాపులర్ అయిన డైట్. దీనిని ఫాలో అవ్వడం వల్ల చాలా బెనిఫిట్స్ ఉన్నాయి. అలానే నెగెటీవ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయి. అవేంటో తెలుసుకోండి.
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ విషయానికొస్తే ఏమి తినాలనే విషయంపై ఎలాంటి పరిమితులు తినాలి.. కానీ, ఎలా తినాలి, ఏ టైమ్‌లో తినాలనేదే ముఖ్యం. ఎక్కువగా షుగర్, ఉప్పు, ఫ్యాట్ ఫుడ్స్ తగ్గించాలి. పోషకాహారం తీసుకోవాలి.

**ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్..**
ఈ ఫాస్టింగ్ టైమ్‌లో మీరు కడుపు నిండే వరకూ తినొచ్చు. అదే విధంగా, ఈ ఆహారాన్ని తినే టైమింగ్స్ డిఫరెంట్‌గా ఉంటాయి. సాధారణంగా, 3 టైమింగ్స్ ఉంటాయి. అవేంటంటే..

**ప్రీ డయాబెటిక్ ఎందుకొస్తుంది..**
ఫాస్టింగ్ టైమింగ్స్.. 16/8 టైమింగ్.. రోజులోని 24 గంటల్లో మీకు వీలైన ఏవైనా 8 గంటలను సెలక్ట్ చేసుకోవాలి. ఆ ఎనిమిది గంటల్లో మీరు మీ రోజువారీ కేలరీల అవసరాల్లో మధ్యస్థంగా తినొచ్చు.

**టైమింగ్స్..**
ఆ ఎనిమిది గంటలు ఉదయం 7 నుండి మధ్యాహ్నం 3 గంటల వరకూ, ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకూ, రాత్రి 8 నుండి తెల్లవారుజామున 2 గంటల వరకూ ఇలా ఎప్పుడైనా మీకు వీలైనట్లుగా ఫాలో అవ్వొచ్చు.
5 : 2 సార్లు వారానికి ఐదురోజులు మీరు ఈ ఫాస్టింగ్ ఫాలో అవ్వొచ్చు. కానీ, 500 నుంచి 600 కేలరీలు మాత్రమే రెండు రోజులు మాత్రమే తీసుకోవాలి.
ఈట్ స్టాప్ ఈట్ మెథడ్ .. వారానికి ఒకటి లేదా రెండు రోజులు ఏం తినొద్దు. వీలైతే 24 గంటలు ఫాస్టింగ్ ఉండాలి.

**గుండె ఆరోగ్యం..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ చేయడం వల్ల రక్తపోటు, కొలెస్ట్రాల్ స్తాయిలు, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు తగ్గి గుండె జబ్బులు కూడా తగ్గుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి.

**టైప్ 2 డయాబెటిస్..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌తో టైప్ 2 డయాబెటిస్ తగ్గుతుంది.
దీని వల్ల గుండె ఆరోగ్యం మెరుగవుతుంది బ్రెయిన్ హెల్దీగా మారి శరీరానికి, మనస్సుకి తగిన విశ్రాంతి దొరుకుతుంది. మానసిక ఆరోగ్యాన్ని, బ్రెయిన్ హెల్త్‌ని కాపాడుతుంది.
ఈ ఫాస్టింగ్ ఫాలో అయ్యే వరకూ క్యాన్సర్ వచ్చే ప్రమాదం తక్కువగా ఉంటుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**బరువు తగ్గడం..**
ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్ ఫాలో అయ్యేటప్పుడు ఇది హార్డ్ కార్బోహైడ్రేట్స్‌ని విచ్ఛిన్నం చేస్తుంది. వాటిని గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం శక్తి కోసం ఉపయోగిస్తుంది. కాబట్టి, తక్కువ కేలరీలు తీసుకుంటే చాలు. కేలరీలు తగ్గినప్పుడు, శరీరంలోని గ్లూకోజ్ శక్తిగా మారుతుంది. దీని వల్ల శరీరంలోని అనవసర కొవ్వులు కరిగి బరువు తగ్గుతారు.

**నెగెటీవ్ ఎఫెక్ట్స్..**
ఈ డైట్ ఫాలో అయినప్పుడు మొదలుపెట్టినప్పుడు కొన్ని సమస్యలు ఉంటాయి. అవి..
ఆకలి
ఎక్కువగా తినాలనిపించడం
తలనొప్పిజి
అజీర్ణం
మూడ్ స్వింగ్స్
శక్తి తగ్గడం
అలసట
నోటి దుర్వాసన
నిద్ర సమస్యలు
డీహైడ్రేషన్‌జి
పోషకాహార లోపాలు

సోమవారం 21 అక్టోబర్ 2024 | 7

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# బాలయ్య అన్‌స్టాపబుల్‌లో మళ్లీ చంద్రబాబు



అన్ స్టాపబుల్ రెండో సీజన్ లో బాలయ్య చంద్రబాబును ఆసక్తికర ప్రశ్నలు అడిగారు. దివంగత ఎన్టీఆర్ తో అనుబంధం, టీడీపీ పార్టీ ఆవిర్భావం, జనసేన తో పవన్ కల్యాణ్ తో పొత్త వంటి విషయాలకు సంబంధించి చంద్రబాబు ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. నందమూరి అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న ఆహా అన్ స్టాపబుల్ సీజన్ 4 కు రంగం సిద్ధమైంది. మొదటి ఎపిసోడ్ లో మరోసారి బాలయ్య బావ, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సందడి చేయనున్నారు. తాజాగా ఈ ఎపిసోడ్ షూటింగ్ హైదరాబాద్ లోని అన్నపూర్ణ స్టూడియోస్ లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో బాలయ్య, చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. కాగా చంద్రబాబు నాయుడు అన్ స్టాపబుల్ షోకు రావడం ఇది రెండోసారి. గతంలో ప్రతిపక్ష నేతగా ఉండగా చంద్రబాబు అన్ స్టాపబుల్ షో రెండో సీజన్ లో అతిథిగా హాజరయ్యారు. అప్పుడు లోకేష్ కూడా వెంట వచ్చారు. అదే అన్ స్టాపబుల్ లో మళ్లీ సీఎంగా అడుగు పెట్టనున్నారు చంద్రబాబు.

### అనారోగ్య కారణాల వల్ల

# ఆ పాత్ర చేయలేనని చెప్పా

## 'సిటాడెల్' సమంత

హీరోయిన్ సమంత నటించిన వెబ్ సిరీస్ సిటాడెల్ : హనీ బన్నీ విడుదలకు సిద్ధమైంది. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో బిజీ అయింది సామ్. రీసెంట్‌గానే ట్రైలర్ కూడా రిలీజై ఆకట్టుకుంది. ఇందులో ఆమె యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టింది. అయితే ఈ సిరీస్‌లో తన పాత్ర కోసం మొదట మేకర్స్ సంప్రదించినప్పుడు, తాను తిరస్కరించినట్లు గుర్తుచేసుకుంది సమంత. "అందుకే దర్శకులు నన్ను సంప్రదించగానే నేను చేయలేనని చెప్పాను. నిజంగా ఈ పాత్రను చేయగలనని అనుకోలేదు. ఈ పాత్రకు సరిపోయే నలుగురు హీరోయిన్ల పేర్లను కూడా రాజ్ డీకేకు సిఫార్సు చేశాను. వాళ్లు ఈ పాత్రకు కచ్చితంగా న్యాయం చేయగలరని చెప్పాను. అసలు నేను చేయలేనని వేడుకున్నాను. అయినా కూడా వాళ్లు పట్టుబట్టి నాకోసం ఎదురు చూశారు. ఇప్పుడు సిరీస్ పూర్తయ్యాక ఇంత గొప్ప పాత్ర ఇచ్చిన దర్శకులకు ధన్యవాదాలు చెప్పాను. మరొకరిని తీసుకోకుండా నాతో చేయించడం నా అదృష్టంగా భావించాను" అని పేర్కొంది. రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో తెరకెక్కింది సిటాడెల్ : హనీ బన్నీ. ఇందులో సమంత,వరుణ్ ధావన్ ప్రధాన పాత్రల్లో నటించారు. నవంబర్ 7 నుంచి అమెజాన్ ప్రైమ్ వేదికగా ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఇందులో క్లైమాక్స్ సన్నివేశం హైలైట్ కానుందని సమంత చెప్పింది. 11 నిమిషాల ఇంటెన్స్ యాక్షన్ సన్నివేశాన్ని సింగిల్ టేక్‌లో ఎలాంటి కట్స్ లేకుండా చిత్రీకరించినట్లు తెలిపింది. అంతకుముందు ఇంటర్వ్యూలో తన మొదటి సినిమా ఏమాయ చేశావే కోసం జరిగిన ఆడిషన్స్‌ను గుర్తుచేసుకుంది. "నా మొదటి చిత్రం ఏ మాయ చేశావే సమయంలో జరిగిన ఆడిషన్‌కు ఇప్పుడు సిటాడెల్: హనీ బన్నీ కోసం జరిగిన ఆడిషన్‌కు చాలా తేడా ఉంది. ఈ వెబ్ సిరీస్‌లో చెత్తనటిగా (నటించడం రాని అమ్మాయిగా) నటించాలి. నేను ఆ ఆడిషన్‌ను బాగా ఇచ్చాను. ఆ సీన్‌లో ఎందుకు బాగా నటించానంటే, ఇప్పటికీ నేను సగభాగం చెత్త నటినే (నవ్వుతూ) కాబట్టి. ఇప్పటికీ అలానే ఉన్నాను. నేను నా బెస్ట్ ఇచ్చానంటే దాని క్రెడిట్ అంతా నాకు దక్కదు. సరైన టీమ్ చేతుల్లో ఉన్నప్పుడే మనలోని మంచి నటన బయటకు వస్తుంది" అని చెప్పింది.



# 'మెకానిక్ రాకీ' ఎడ్జ్ అఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది

### -మాస్ కా దాస్ విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ అప్ కమింగ్ మూవీ 'మెకానిక్ రాకీ' ఫస్ట్ గేర్, సాంగ్స్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. డెబ్యుటెంట్ రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీని ఎస్ఆర్‌టి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తాళ్లూరి నిర్మిస్తున్నారు. మేకర్స్ ఈ రోజు 'మెకానిక్ రాకీ' ట్రైలర్ 1.0 లాంచ్ చేశారు. శ్రీరాములు థియేటర్లో భారీగా హాజరైన అభిమానుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. ఇప్పుడున్న పరిస్థితిలో ఏడాదికి మూడు సినిమాలు రిలీజ్ చేయడం చాలా తక్కువ మందికి కుదురుతుంది. ఇంతదూరం వచ్చానంటే ఈ జర్నీలో ఇద్దరే వున్నారు. ఒకటి నేను, రెండు మీరు. నన్ను ఇక్కడివరకూ తీసుకొచ్చింది మీ అభిమానమే. నవంబర్ 22 సినిమా రిలీజ్. సినిమా మొన్న చూసుకున్న . చాలా కాన్ఫిడెంట్ గా వున్నాను. నవంబర్ 21, 7.30కి పెయిడ్ ప్రిమియర్స్ వేస్తాం. యూఎస్ షో కంటే ముందే చుసుకుకోండి. అంత కాన్ఫిడెంట్ గా చెబుతున్నా. సినిమా ఎడ్జ్ అఫ్ ది సీట్ ఎక్స్ పీరియన్స్ చేస్తారు. రెండోసారి సినిమా చూసే రేంజ్ లో వుంది.సెకండ్ హాఫ్ థియేటర్స్ అన్నీ అడిటోరియమ్ లా మారిపోతాయి. ఇది ట్రైలర్ 1.0. రిలీజ్ దగ్గరలో మరో ట్రైలర్ రిలీజ్ అవుతుంది. ఆ ట్రైలర్ కి ట్రైలర్ అనుకోండి. నిర్మాత రామ్ గారు చాలా సపోర్ట్ గా నిలిచారు. ఈ సినిమాలో ఆయనకి చాలా డబ్బులు రావాలి. శ్రద్ధ వండర్ ఫుల్ కో స్టార్. మీనాక్షి కి థాంక్ యూ సో మచ్. మా కెమిస్ట్రీని చాలా ఎంజాయ్ చేస్తారు. డైరెక్టర్ రవి థాంక్ యూ సో మచ్. జేమ్స్ బిజోయ్ బీజీఎం ఇరగదీశాడు. టీంలో పని చేసిన అందరికీ థాంక్ యూ. ఫ్యాన్స్ అందరికీ లవ్ యూ సో మచ్. నవంబర్ 22న థియేటర్స్ లో కలుద్దాం' అన్నారు. హీరోయిన్ శ్రద్దా శ్రీనాథ్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్ యూ. మీ అందరీ ఎనర్జీ చూస్తుంటే చాలా హ్యాపీగా వుంది. నవంబర్ 22న థియేటర్స్ లో కలుద్దాం. డైరెక్టర్ రవితేజ మాట్లాడుతూ.. విశ్వక్ గారి అభిమానులకి, మీడియా వారికి అందరికీ థాంక్ యూ. ట్రైలర్ అందరికీ బాగా నచ్చిందని అనుకుంటున్నాను. ఇంకా చాలా కంటెంట్ వుంది. ఒకొక్కటి అనౌన్స్ చేస్తూ వుంటాం. అవన్నీ మీకు చాలా ఎక్సయిటింగ్ గా ఉంటాయని ఆశిస్తున్నాను. నవంబర్ 22న సినిమా విడుదలౌతుంది. అందరూ చూసి పెద్ద హిట్ కొట్టాలని ఆశిస్తున్నాను.' అన్నారు నిర్మాత రామ్ తాళ్లూరి మాట్లాడుతూ.. హాలో ఎవ్రీ వన్. ట్రైలర్ మీ అందరికీ నచ్చడం ఆనందంగా వుంది. సినిమా కూడా మాస్ కా దాస్ రేంజ్ లో ఉటుంది. నవంబర్ 22 థియేటర్స్ లో మాస్ జాతర వుంటుంది. అందరూ థియేటర్స్ కి వచ్చి చూసి ఎంజాయ్ చేయండి' అన్నారు

నటీనటులు: విశ్వక్ సేన్, మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్, నరేష్, సునీల్, వైవ హర్ష, హర్షవర్ధన్, రోడీస్ రఘు రామ్



### కూతురు కోసం

# షారుక్ ఖాన్ రిస్క్

షారుక్ ఖాన్ నెక్ట్స్ ఏంటి..? జవాన్, పఠాన్ లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత డంకీతో అనుకోని షాక్ తగిలింగ్ కింగ్ ఖాన్‌కు. దాంతో మరోసారి బ్రేక్ తప్పదంటున్నారీయన. చేసే ఏదో కాస్త గ్యాప్ తీసుకునే చేద్దాం.. లేట్ అయిన పర్లేదు కానీ లేటెస్ట్‌గా వద్దాం అనుకుంటున్నారు. మరి బాద్షా నుంచి రాబోయే తర్వాతి ఏంటి..? అదెలా ఉండబోతుంది.? ఐదేళ్ల కసి అంతా గతేడాది తీర్చుకున్నారు షారుక్ ఖాన్. షారుక్ ఖాన్ నెక్ట్స్ ఏంటి..? జవాన్, పఠాన్ లాంటి బ్లాక్‌బస్టర్స్ తర్వాత డంకీతో అనుకోని షాక్ తగిలింగ్ కింగ్ ఖాన్‌కు. దాంతో మరోసారి బ్రేక్ తప్పదంటున్నారీయన. చేసే ఏదో కాస్త గ్యాప్ తీసుకునే చేద్దాం.. లేట్ అయిన పర్లేదు కానీ లేటెస్ట్‌గా వద్దాం అనుకుంటున్నారు. మరి బాద్షా నుంచి రాబోయే తర్వాతి ఏంటి..? అదెలా ఉండబోతుంది.? ఐదేళ్ల కసి అంతా గతేడాది తీర్చుకున్నారు షారుక్ ఖాన్. మొదట పఠాన్.. ఆ తర్వాత జవాన్ లతో 1000 కోట్ల క్లబ్బులో చేరిపోయారు. ఈ రెండు లతో బౌన్స్ బ్యాక్ అయిపోయారు బాద్షా. డంకీతో హ్యాట్రిక్ కొట్టాలని ట్రై చేసినా ప్లాన్ వర్కవుట్ కాలేదు. బడ్జెట్ పరంగా ఈ చిత్రం సేఫ్ అనిపించుకున్నా.. కమర్షియల్‌గా మాత్రం ప్రభావం చూపించలేదు. డంకీ తర్వాత మరోసారి గ్యాప్ తీసుకున్నారు షారుక్ ఖాన్. ఈ మధ్యే తర్వాతి పై క్లారిటీ ఇచ్చారు. తన కూతురు సుహానా ఖాన్ హీరోయిన్‌గా పరిచయం అవుతున్న కింగ్ లో తాను కూడా నటించబోతున్నట్లు క్లారిటీ ఇచ్చారు కింగ్ ఖాన్. సుజాయ్ ఘోష్ ఈ ను తెరకెక్కిస్తున్నారు. అభిషేక్ బచ్చన్ విలన్‌గా నటిస్తున్నారు. కూతురు కోసం కింగ్ లో షారుక్ అతిథి పాత్ర చేస్తున్నారేమో అనుకున్నారంతా. కానీ అలాంటిదేం కాదు.. తను ఫుల్ లెంత్ పాత్రలోనే నటిస్తున్నానని చెప్పుకొచ్చారు బాద్షా. అండర్ వరల్డ్ మాఫియా నేపథ్యంలో వస్తున్న కింగ్ లో కిల్లర్‌గా నటిస్తున్నారు షారుక్ ఖాన్. కూతురు సుహానా కోసం కింగ్ బాధ్యత తీసుకున్నారు కింగ్ ఖాన్.

# స్త్రీ 3 ఆగమనం షురూ



ఎంటైర్టైన్మెంట్ ఇంతకు మించి స్త్రీ' బాగా ఆడింది. నిర్మాతలకు డబ్బులు, పనిచేసిన వారికి పేరు తెచ్చిపెట్టింది. మొదట్లో ఈ సినిమాకు సీక్వెల్ చేయాలన్న ఆలోచన లేదు. ఆ ఊహ కూడా ఎవరికీ రాలేదు. ఓరోజు దర్శకుడు అమర్ కౌశిక్ 'స్త్రీ 2' కథ చెప్పాడు. కాసేపు షాక్‌లో ఉండిపోయా. 'స్త్రీ' బాగా ఆడింది. నిర్మాతలకు డబ్బులు, పనిచేసిన వారికి పేరు తెచ్చిపెట్టింది. మొదట్లో ఈ సినిమాకు సీక్వెల్ చేయాలన్న ఆలోచన లేదు. ఆ ఊహ కూడా ఎవరికీ రాలేదు. ఓరోజు దర్శకుడు అమర్ కౌశిక్ 'స్త్రీ 2' కథ చెప్పాడు. కాసేపు షాక్‌లో ఉండిపోయా. తను ఇంత కొత్తగా ఎలా ఆలోచించాడా?! అనిపించింది. అయితే.. ఇంతటి సక్సెస్ మాత్రం ఊహించలేదు. అసలు ఓ హారర్ కామెడీ సినిమాకు 900కోట్లు రావడమేంటి? బాలీవుడ్‌లో ఎవరికీ మింగుడు పడని విజయం ఇది.' అంటూ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చింది బాలీవుడ్ భామ శ్రద్ధాకపూర్. ఇంకా ఆమె మట్లాడుతూ ' 'స్త్రీ 2' విజ యం మా టీమ్ అందరికీ సొంతం. స్క్రిప్ట్ బావుంటే కాస్టింగ్‌ను కూడా ప్రేక్షకులకు పట్టించుకోరని 'స్త్రీ 2' రుజువు చేసింది. మూడో పార్ట్‌లో ఎంటైర్టైన్మెంట్ ఇంతకు మించి ఉంటుంది. పనులు కూడా మొదలయ్యాయి. చాలా డెవలప్‌మెంట్లు జరిగాయి కూడా.' అంటూ 'స్త్రీ 3'కు సంబంధించిన అప్‌డేట్‌ని ఆడియన్స్‌కి అందించింది శ్రద్ధాకపూర్.

